జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 37 | విశాఖపట్నం అక్టోబరు 20 మంగళవారం 2020 | 8 పేజీలు | వెల : 5.00

# ఈ దశాబ్దం 'భారత్' దే కావాలి:మోదీ



న్యూఢిల్లీ,అక్టోబర్ 19, ప్రజాపాలన :ఈ దశాబ్దం 'భారత దశాబ్దం' గా మార్చడానికే అన్ని రంగాల్లో అత్యవసర సంస్కరణలను చేపట్టామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. గత 6,7 నెలలుగా అన్ని రంగాల్లో త్వరిత గతిన సంస్కరణలను చేపట్టిన విషయాన్ని ప్రజలు గమనించే ఉంటారని ఆయన తెలిపారు. మైసూరు విశ్వవిద్యాలయం శతాబ్ది సమావేశాలను పురస్కరించుకొని ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. వ్యవసాయం, అంతరిక్షం, రక్షణ, విమానయానం, కార్మికం.... ఇలా ప్రతి రంగంలోనూ వేగంగా సంస్కరణలు చేపట్టామని, ఇవన్నీ దేశంలోని యువతను దృష్టిలో పెట్టుకునే చేస్తున్నామని ఆయన తెలిపారు."ఈ దశాబ్దం మన భారత్‌దే కావాలి. పునాదులను పటిష్ఠం చేసినప్పుడే అది సాధ్యమవుతుంది. ఈ దశాబ్దం దేశంలోని యువతకు అపారమైన అవకాశాన్ని తెచ్చిపెట్టింది." అని ప్రధాని ప్రకటించారు. దేశంలో ఇంతకు మునుపు ఎన్నడూ ఇలాంటి సంస్కరణలు జరగలేదని, ఓ నిర్ణయం తీసుకుంటే ఒక రంగానికి మాత్రమే ప్రయోజనం జరిగేదని, ఇతరులు వెనకబడిపోయేవారని అన్నారు. ఇప్పుడు మాత్రం అన్ని రంగాల్లో సంస్కరణలు చేపట్టామని ఆయన తెలిపారు. నూతనంగా రూపొందించిన విద్యా విధానం దేశంలో సమూల మార్పులు తెస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో సామర్థ్యాన్ని, పోటీ తత్వాన్ని పెంచే విషయంతో పాటు బహుముఖీన రంగాల్లో దృష్టి సారించే అవకాశం ఈ విద్యా విధానంతో సాధ్యమవుతుందన్నారు. కేవలం కొత్త సంస్థలను ప్రారంభించడానికే ఉన్నత విద్యలో కొత్త సంస్కరణలు తేవడం లేదని, పాలన పరంగా, జెండర్ పరంగా, సామాజికంగా కూడా మార్పులు తేవడానికి అని మోదీ తెలిపారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో...
# సీఎం జగన్ ఏరియల్ సర్వే



అమరావతి,అక్టోబర్ 19, ప్రజాపాలన : వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన ప్రాంతాల్లో పరిస్థితిని సీఎం పరిశీలించారు. సీఎం వెంట హోమ్ మంత్రి సుచరిత, పౌర సరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని, అధికారులు ఉన్నారు. ఇప్పటికే పలుమార్లు భారీ వర్షాలు, వరదలపై అధికారులు, మంత్రులతో సమీక్షజరిపిన విషయం తెలిసిందే. వరద కారణంగా తీవ్రంగా నష్టపోయిన తమ రాష్ట్రానికి సాయం చేయాల్సిందిగా కేంద్రానికి లేఖ సైతం రాశారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రూ. 4450 కోట్ల నష్టం జరిగిందని,



తక్షణ అవసరా కిందవెంటనే రూ.2250 కోట్లు సాయం అందించాల్సిందిగా సీఎం జగన్ కేంద్రాన్ని కోరారు. వరద నష్టం అంచనాకు కేంద్ర బృందాన్ని పంపాల్సిందిగా లేఖలో విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పలు అంశాలను కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు రాసిన లేఖలో సీఎం వైఎస్ జగన్ వివరించారు. ఇప్పటికే కరోనా కారణంగా ఆర్థికంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని వరదలు ముందచెత్తడంతో తీవ్రంగా నష్టపోయామని అమిత్ షా దృష్టికి తీసుకుపోయారు

# బాబాయ్.. మేమందరం మీ వెనకుంటాం:ఎంపీ

శ్రీకాకుళం, అక్టోబర్ 19, ప్రజాపాలన : టీడీపీ కమిటీలను ఇవాళ ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన విషయం విదితమే. ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా అచ్చెన్నాయుడుని.. తెలంగాణ టీడీపీ అధ్యక్షుడిగా ఎల్.రమణను నియమిస్తూ ఈ మేరకు ఓ ప్రకటనలో అధిష్టానం తెలిపింది. అంతేకాదు.. 27 మందితో టీడీపీ సెంట్రల్ కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు.. 25 మందితో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అచ్చెన్నకు పలువురు తెలుగు తమ్ముళ్లు, ద్వితీయ శ్రేణి నేతలు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తాజాగా.. బాబాయ్ (అచ్చెన్నాయుడు)కు అధ్యక్ష పదవి ఇవ్వడంపై అబ్బాయ్ టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు సోషల్ మీడియా వేదికగా స్పందించారు.



మీ వెనుక మేముంటాం..!

'తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షునిగా నియమించబడిన అచ్చెన్నాయుడు గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు. చిన్నప్పటి నుంచి బాబాయ్ స్థైర్యం, ఎవరికీ భయపడని గుండెబలం, అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం చూస్తూ పెరిగాను. పార్టీని ముందుకి తీసుకెళ్లే కృషిలో మేమందరం మీ వెనకుంటాం. జై తెలుగు దేశం జై హింద్!' అని సోషల్ మీడియాలో రామ్మోహన్ నాయుడు రాసుకొచ్చారు. మిగతా 2లో..

## అమెరికా తెలుగు అమ్మాయికి ఉపరాష్ట్రపతి ప్రశంసలు

న్యూఢిల్లీ: కరోనా వైరస్ ప్రోటీన్‌ను బంధించి, దాన్ని నియంత్రించే అణువును రూపొందించిన అమెరికా తెలుగు విద్యార్థిని అనిక చేబ్రోలుకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. 14 ఏళ్ల వయసులో ఈ ఘనత సాధించడం ఆనందదాయకమని ఆయన అన్నారు. ఈ విషయాన్ని ఉపరాష్ట్రపతి కార్యాలయం ట్విట్టర్ ఖాతా ద్వారా ఆయన దేశ ప్రజలతో పంచుకున్నారు."టెక్సాస్‌కు చెందిన 14ఏళ్ల భారత సంతతి అమెరికా తెలుగు విద్యార్థిని అనిక చేబ్రోలు.. 2020వ ఏడాదికి గానూ 3ఎం యంగ్ సైంటిస్ట్ ఛాలెంజ్ అవార్డును గెలుచుకున్న సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ పాఠశాల విద్యార్థిని.. కరోనా వైరస్ ప్రోటీన్‌ను బంధించి దాన్ని నియంత్రించే అణువును రూపొందించడం, ఇందుకుగానూ.. 25వేల డాలర్ల ప్రోత్సాహాన్ని



అందుకోవడం ప్రశంసనీయం" అని తెలుగులో ట్వీట్ చేశారు.

# మరో ఉద్దీపన ప్యాకేజీ ఉండొచ్చు:నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,అక్టోబర్ 19, ప్రజాపాలన : కరోనా వైరస్ మహమ్మారి కారణంగా దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మరో కొవిడ్-19 ఉద్దీపన ఉపశమన ప్యాకేజీని ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం ఇంకా అలాంటి దారులను మూసివేయలేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పారు. "మేం ఇప్పుడు జీడీపీ సంకోచంపై అంచనా వేయడం ప్రారంభించాం. మాకు కొంత ఇన్పుట్ సమాచారం వచ్చింది. పార్లమెంటులో లేదా బహిరంగంగా అయినా మేం అంచనా వేయవలసి ఉంటుంది" అని తెలిపారు. 15 వ ఆర్థిక కమిషన్ చైర్‌పర్సన్ ఎన్‌కే సింగ్ రచించిన పుస్తకం ఆవిష్కరణ సభలో నిర్మల సీతారామన్ మాట్లాడారు.కరోనా వైరస్ ప్రేరేపిత లాక్‌డౌన్ నష్టం నుంచి కోలుకోవడానికి వ్యాపారాలు, కార్మికుల కోసం మే నెలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రూ.20 లక్షల కోట్ల ఉద్దీపన ప్యాకేజీని ప్రకటించారు. ఈ ప్యాకేజీ భారతదేశ గ్రేడ్ దేశీయ ఉత్పత్తి (జీడీపీ) లో 10 శాతం కలిగి ఉన్నది. ఇది ప్రధానంగా భూమి, శ్రమ, ద్రవ్యత, చట్టాలపై దృష్టి పెట్టింది. ఇది భారతదేశ స్థూల పన్ను ఆదాయంలో దాదాపు పూర్తి సంవత్సరానికి ఉన్నది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించిన ద్రవ్య సడలింపును కలిగి ఉన్నది. ఇలాఉండగా, కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ ఇవాళ పెట్రోలియం, సహజ వాయువు, బొగ్గు మంత్రిత్వ శాఖల కార్యదర్శులతో పాటు ఈ మంత్రిత్వ శాఖలకు చెందిన 14 సీపీఎస్ఇల సీఎండీలతో కలిసి ఈ ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయాన్ని సమీక్షించేందుకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొవిడ్-19



మహమ్మారి నేపథ్యంలో ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడానికి ఆర్థిక మంత్రి వివిధ వాటాదారులతో నిర్వహిస్తున్న సమావేశాలలో ఇది 4 వది. 2019-20 ఆర్థిక సంవత్సరంలో 14 సీపీఎస్ఇల కోసం క్యాపెక్స్ లక్ష్యం రూ.1,11,672 కోట్లు కాగా.. రూ.1,16,323 కోట్లు సాధించింది. అంటే 104 శాతం. 2019-20 ఆర్థిక సంవత్సరంలో హెచ్1 సాధించినది రూ .43,097 కోట్లు (39 శాతం), 2020-21 ఆర్థిక సంవత్సరంలో సాధించిన విజయాలు హెచ్1 రూ .37,423 కోట్లు (32 శాతం). కాగా, 2020-21కి క్యాపెక్స్ లక్ష్యం రూ.1,15,934 కోట్లుగా ఉన్నది.

# లద్దాఖ్‌లో చైనా సైనికుడి అరెస్ట్

న్యూఢిల్లీ: లద్దాఖ్ సరిహద్దులో చైనా సైనికుడిని భారత భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి. చుమర్-డెమ్‌చోక్ ప్రాంతంలో సైనికుడు పట్టుబడ్డాడు. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన జవాను అనుకోకుండా భారత భూభాగంలోకి ఎంటర్ అయి ఉంటాడని భావిస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. అయితే ప్రోటోకాల్ ప్రకారం సమాచారం సేకరించిన తర్వాత అతన్ని తిరిగి పీఎల్ఏ దళానికి అప్పగించనున్నారు. చైనా సైనికుడి వద్ద సివిల్, మిలిటరీ డాక్యుమెంట్లు ఉన్నట్లు భారత అధికారులు గుర్తించారు.ఇటీవల లద్దాఖ్‌లోని వాస్తవాధీన రేఖ వద్ద రెండు దేశాల సైనికుల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. జూన్ 14న జరిగిన ఘర్షణలో 20 మంది భారతీయ సైనికులు మృతిచెందారు. ఆ నాటి నుంచి సరిహద్దు ఉద్రిక్తతలు పెరిగిన సంగతి తెలిసిందే. ప్రతిష్టంభనను పరిష్కరించడానికి



ఇరుపక్షాల మధ్య అనేక రౌండ్ల సైనిక, దౌత్య చర్చలు జరిగాయి. కాని యథాతథ స్థితిని పునరుద్ధరించే ఒప్పందాలకు కట్టుబడి ఉండటానికి చైనా నిరాకరిస్తోంది.



# ఆదోని జిల్లా సాధనకై రేపు జరుగు బైక్ యాత్రను జయప్రదం చేయండి

గోనెగండ్ల ప్రజాపాలన న్యూస్:- మన రాయలసీమ జిల్లాలో అత్యంత వెనుకబడిన కర్నూలు జిల్లా పశ్చిమప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని,ముందుగా ఆదోని రెవిన్యూ డివిజన్ ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేయాలని కర్నూలు పశ్చిమప్రాంత అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు పశ్చిమప్రాంత అభివృద్ధి వేదిక కో కన్వీనర్లు రామంజి,నాగరాజు,లోకేష్,రామలింగం మాట్లాడుతూ ఆదోని రెవిన్యూ డివిజన్ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం ,నిరక్షరాస్యత తో కూడిన వలసల ప్రాంతంగా రాష్ట్రంలో ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజల సమస్యలు తీరాలంటే ప్రస్తుత ఏకైక మార్గం ఆదోని జిల్లా గా ఏర్పాటు తోనే కొన్ని సమస్యలు అయిన తొలగి ఈ ప్రాంతం అభివృద్ధి జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా పార్టీలకు,జెండాలకు అతీతంగా ఈ ప్రాంత అభివృద్ధి ఎజెండాగా ప్రతిఒక్కరు ఐక్యమత్యంతో ఆదోని జిల్లా సాధనకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా కర్నూలు పశ్చిమప్రాంత అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో గత నాలుగు నెలలుగా ఆదోని జిల్లా సాధన కోసం,పశ్చిమప్రాంత అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలతో పాటు ఆగస్టు నెలలో ఆదోని రెవిన్యూ డివిజన్ లోని ఐదు నియోజకవర్గాలలో ఆ ప్రాంత ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులతో ,ప్రజా సంఘాల నాయకులతో కలిసి సన్నాహక సమావేశాలు నిర్వహించడం జరిగింది,అలాగే గ్రామాలలో నిరుద్యోగ భిక్షాటన,ఆదోని జిల్లా ఏర్పాటు ఆవశ్యకత పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.భవిష్యత్ కార్యాచరణ నిమిత్తం ఈ నెల లి20/10/2020 మంగళవారం నాడు ఉదయం ఎనిమిది గంటలకు గోనెగండ్ల నుండి ఎమ్మిగనూరు, నందవరం, మంత్రాలయం, మాధవరం, పెద్దతుంబలం మీదుగా ఆదోని వరకు కోవిడ్ నిబంధనలను పాటిస్తూ ఆదోని జిల్లా సాధనకై బైక్ యాత్రను నిర్వహిస్తున్నామని తెలిపారులి ఆదోని జిల్లా ఏర్పాటుకై ఆదోని ప్రజల ఆకాంక్షను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేంత వరకు పోరాడతామని అన్నారు.రేపు ఉదయం పార్టీలకు అతీతంగా జరిగే ఆదోని జిల్లా సాధన బైక్ యాత్రను ప్రజలు ,ప్రజాస్వామికవాదులు,ప్రజా ప్రతినిధులు,పాత్రికేయులు జయప్రదం చేయాలని వారు కోరారు.



## రైతు బాధ ప్రభుత్వానికి పట్టదా?:మాజీఎమ్మెల్యే సౌమ్య



చందర్లపాడుప్రజాపాలన:మండల పరిధిలో ఉస్తేపల్లి, కాసరాబాధ, పొక్కునూరు,గుడి మెట్ల గ్రామాలలో అకాల వర్షాలు, వరదల వలన నీట మునిగిన పంట పొలాలను ముంపు ప్రాంతాలనుమాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య దేశం నాయకులతో కలిసి పరిశీలించి మాట్లుడుతూఒకపక్క అధిక వర్షాలు మరోపక్క వరదలు ఇవన్నీ కలిపి మొత్తం రైతాంగాన్ని ముంచేశాయన్నారు.గత సంవత్సరం రైతులు పంటలు నష్టపో యారు ఆ పంట నష్ట పరిహారం ప్రభుత్వం రైతులకు ఇప్పటివరకు ఎందుకు చెల్లించ లేదనిప్రశ్నించారు.దేశానికి వెన్నుముక రైత న్న అలాంటి రైతన్న కంట కన్నీరు రాష్ట్రా నికి అంత మంచిది కాదన్నారుమీ రైతు భరోసా కేంద్రాలు మీరు బిల్డింగులు కట్టుకో వడానికి తప్ప మీ వాలంటీర్లు ఎక్కడ ? మీ సచివాలయ ఉద్యోగులు ఎక్కడ ?ఈరోజుకి కూడా పొలాల్లో నీళ్లు ఉంటే ఎవరికీ కనిపిం చడం లేదు ఏ అధికారి వచ్చి పంట నష్టం రాసిన పాపాన పోలేదుగత సంవత్సరం, ఈ సంవత్సరంలో కూడా పూర్తిస్థాయిలో పం టలు దెబ్బతిని నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందజేయాలని ఆమె ప్రభు త్వాన్ని డిమాండ్ చేసారు.

## బాబాయ్.. మేమందరం మీ వెనకుంటాం:ఎంపీ

(మొదటి పేజీ తరువాయి)

రుణపడి ఉంటా..!

అదేవిధంగా తనకు జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చినందుకుగాను చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. 'నా పని తీరు మీద నమ్మకముంచి టీడీపీ జాతీయ కార్యదర్శిగా మళ్ళీ నియమించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు. ఓటములు అడ్డంకులు ఎన్ని ఎదురైనా ఎదురొడ్డి నిలిచిన చరిత్ర తెలుగు దేశానిది. నా రాజకీయ ప్రస్థానానికి తోడ్పడిన కుటుంబం, పార్టీ కార్యకర్తలు, శ్రీకాకుళం జనానికి నేనెప్పుడూ రుణపడి ఉంటాను' అని రామ్మోహన్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

బాబును మళ్లీ సీఎం చేస్తా..!

కాగా.. టీడీపీ పగ్గాలు చేపట్టిన తర్వాత మొట్ట మొదటిసారిగా చంద్రబాబుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇన్ని రోజులుగా తనకు ఆరోగ్యం బాగాలేదు కాబట్టే కొంత గ్యాప్ ఇచ్చానని.. ఇకపై ప్రజా క్షేత్రంలోనే ఉంటానని అచ్చెన్న తెలిపారు. బలహీన వర్గాలను చైతన్యపరిచి ఏకం చేస్తానని.. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతానని ఆయన చెప్పారు. తనకు దక్కిన హోదా బలహీనవర్గాలకు దక్కిన గౌరవం అని.. టీడీపీ బలహీనవర్గాలకు ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపీని అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. టీడీపీకి పూర్వవైభవం తెచ్చి.. చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని అచ్చెన్న స్పష్టం చేశారు.

## నకరికల్లు లో రైతుల కు శిక్షణ



నకరికల్లు. ప్రజాపాలన:నకరికల్లు మండలం లోని చల్లగుండ్ల గ్రామంలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకం పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి (%ణ=జ%)డిస్టిక్ రిసోర్స్ సెంటర్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి %దీ ఎ% శివ కుమారి పిడుగురాళ్ల సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి %జ% పద్మావతి మండల వ్యవసాయ అధికారి శ్రీ డేగల వెంకట రామయ్య హాజరవడం జరిగింది ముఖ్యంగా వరి పంటలో ఎరువుల యాజమాన్యం సక్రమంగా చేపడితే తెగుళ్ళను పురుగులను సమర్ధవంతంగా అరికట్టవచ్చని తెలియజేశారు పొటాష్ ఎరువు ప్రాముఖ్యతను తెలిపారు నీటి యాజమాన్యం గురించి రైతులకు తెలియజేశారు వరి పంటను ఆరు తడులు గా పండించుకోవడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని తెలియజేశారు ప్రస్తుతం వరి లో ఆకు చుట్టు పురుగు యాజమాన్యం గురించి రైతులకు తెలియజేశారు వరిలో విత్తనోత్పత్తి స్వయంగా తయారు చేసుకోవాలని అంకురం ఏర్పడిన తర్వాత మరియు వరి కోతకు ముందు కేలి విత్తనాలను గుర్తించి కేలి లను వేరు వేయటం వలన మంచి విత్తనం సేకరించవచ్చు అని ఈ కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు %ఖ% రవిబాబు, %ాఖ% సుభాని, %+% జగదీష్ , రైతులు పాల్గొనడం జరిగింది

## గ్రామాల్లోజోరుగా గుట్కా మరియు మద్యం దందా పట్టించుకోని అధికార యంత్రాంగం

కంచికచర్ల అక్టోబర్ 19(ప్రజాపాలన) ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న గుట్కా మరియు మద్యం మాఫియా రాయులు మూడు పువ్వులు ఆరు కాయలుగా విస్తరి స్తున్న గుట్కా మరియు మద్యం వ్యాపారం కంచికచర్ల మండల పరిధిలోని కొన్ని గ్రామా లనుండి కొంత మంది వ్యక్తులు కొత్త పద్ధతి లో గుట్కా మరియు మద్యం దందా కొన సాగిస్తున్నారు పేద కుటుంబాలకు చెందిన కుర్రాళ్లను డబ్బు ఆశ చూపి మద్యానికి బానిస చేసి పక్క రాష్ట్రాల నుంచి రాత్రి సమ యంలో మండల పరిధిలోని పలు గ్రామాల కు మద్యం గుట్కా గుట్టుచప్పుడు కాకుండా సరఫరా చేస్తున్నారని పలువురు వద్ద నుం చి గుసగుసలు వినబడుతున్నాయి.ఇప్పటికే చెక్ పోస్టుల వద్ద స్పెషల్ టీములు మ రియు గ్రామ పరిధిలోని సచివాలయాల్లో ప నిచేస్తున్న పోలీస్ శాఖ కి సంబంధించిన సి బ్బంది ఉన్నప్పటికీ ఇటువంటి దందా నిర్వ హిస్తున్న వ్యక్తులనునివారించాల్సినది పో యి వీరే దానికి ప్రోత్సహిస్తున్నట్లు ప్రజల నుంచి పలు విమర్శలు వినిపిస్తున్నాయి ఇ ప్పటికైనా పోలీసులు మరియు ఎక్సైజ్ శా ఖ స్పందించి ప్రజలను అనారోగ్యం పాలు చేస్తున్న ఇలాంటి ఆకతాయి లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరు చున్నారు.

## కేసీఆర్ అభ్యర్థనకు తక్షణమే స్పందించిన వైఎస్ జగన్



అమరావతి : తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం విజ్ఞప్తికి ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తక్షణమే స్పందించారు. తెలుగు రాష్ట్రాల్లో గత పది రోజులుగా భారీగా వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఆ వర్షాల దెబ్బ నుంచి కోలుకోక మునుపే మళ్లీ వర్షాలు పడుతుండటం.. రానున్న నాలుగైదు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతోంది. దీంతో తెలుగు రాష్ట్రాల లోతట్టు ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ సర్కార్ మరింత అప్రమత్తమైంది. ఈ క్రమంలో వరద బాధితులను ఆదుకొని వారిని ముంపు ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకుగాను సీఎం కేసీఆర్.. వైఎస్ జగన్‌ను సాయం కోరారు!.

వెంటనే స్పందించిన జగన్..

భారీ వర్షాలతో ఇప్పటికే హైదరాబాద్ అతలాకుతలమవ్వడం, మళ్లీ అతి భారీ వర్షాలుంటాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో.. భాగ్యనగరంలో వరద సహాయ పునరావాస చర్యలకై స్పీడ్ బోటులు పంపాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ సీఎం వైఎస్ జగన్‌ను కోరింది. ఈ అభ్యర్థనకు తక్షణమే సీఎం స్పందించారు. వెంటనే స్పీడు బోట్లను పంపాలని విపత్తుల నిర్వహణ సంస్థ, పర్యాటక శాఖ ఉన్నతాధికారులను సీఎం జగన్ ఆదేశించారు. సీఎం ఆదేశాలకు అనుగుణంగా విపత్తుల నిర్వహణ సంస్థ నుంచి మూడు, పర్యాటక శాఖ ద్వారా ఐదు మొత్తం ఎనిమిది స్పీడు బోటులను వెంటనే హైదరాబాద్ పంపిస్తున్నట్టు సంబంధిత అధికారులు తెలియజేశారు. అంతేకాకుండా ఈ స్పీడ్ బోటులతో పాటు ఆయా బోటుల సామర్థ్యానికి అనుగుణంగా ఎస్డీఆర్ఎఫ్‌కు సంబంధించిన ఈతగాళ్లను (డ్రైవర్స్), తగినన్ని లైఫ్ జాకెట్లను పంపుతున్నట్లు అధికారులు తెలియజేశారు. రేపు అనగా మంగళవారం నుంచి ఈ ఎనిమిది స్పీడ్ బోట్లు రంగంలోకి దిగనున్నాయని తెలుస్తోంది.

## జగన్ ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచి పోతారు



కంచికచర్లప్రజాపాలన:రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని జిల్లా వై సిపి యువజన విభాగం కార్యదర్శి, బిసి నాయకులు పరిటాల రామకోటేశ్వరరావు (రాము) అన్నారు.పరిటాల రామ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బీసీలకు 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టు కున్నారని తెలిపారు.139 కులాలకు 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని, బీసీలను ఓటు బ్యాంకుగా చూడకుండా ఇచ్చిన మాట ప్రకారం బీసీల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నా రుబీసీలకు అధికారంలో భాగస్వామ్యం కల్పించడం కోసం తీసుకున్న నిర్ణయంతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చరిత్రలో చిరస్థా యిగా నిలిచిపోతారని తెలిపారు.ఈ కార్పొరేషన్ల ద్వారా బీసీలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు ఏడాదికి దాదాపు రూ. 20 వేల కోట్ల వరకు ఖర్చు అవుతుందని ప్రభు త్వం అంచనా వేసిందని, బీసీలకు అన్ని రకాల ఆర్థిక సహాయాలను ఈ కార్పొరేషన్ల ద్వారా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింద ని ఆయన తెలిపారుఅంతే కాకుండా నామినేటెడ్ పదవులలోను, నామినేటెడ్ పనుల లోను వెనుకబడిన వర్గాలకు 50 శాతం, మ హిళలకు 50 శాతం కల్పించి, మహిళా అ భివృద్ధికి, బడుగు బలహీన వర్గాల అభ్యు న్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి కి ప్రత్యే క అభినందనలు తెలియజేశారువైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని అయన తెలియజేశారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి,బిసి మంత్రులు రాష్ట్ర బిసి నాయకులు, శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన రావు రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మొం డితోక అరుణ్ కుమార్ లకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## మున్సిపల్ కమీషనర్ కి ఘనంగా వీడ్కోలు





జగ్గయ్యపేట అక్టోబర్20 (ప్రజాపాలన):జగ్గయ్యపేట మున్సిపల్ కమీషనర్ గా గత కొన్ని సంవత్సరాల నుండి పదవీ భాధ్యతలు స్వీకరించి పలువురు మన్ననలను అందుకున్ని పదోన్నతి పై పీఠాపురానికి బదిలీ అయిన యం రామ్మోహన్ రావు ని సిపిఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు ఆయనని శాలువతో సన్మానించి పుష్ప గుచ్ఛంతో వీడ్కోలు పలికారు.కొత్తగా వచ్చి భాధ్యతలను స్వీకరించిన యం సుభాష్ చంద్రబోస్ ని శాలువ కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సంధర్భంగా సిపిఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు,కార్మికుల శ్రేయస్సు గురించి కొత్తగా భాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమీషనర్ యం సుభాష్ చంద్రబోస్ రాజకీయ వత్తిడికి లోబడకుండా చేయాలని పత్రికా ముఖంగా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియ్యొజకవర్గ అధ్యక్షులు పోతుపాక వెంకటేశ్వర్లు,సిపిఐ మండల కార్యదర్శి అంబోజి శివాజీ,సిపిఐ నాయకులు మెటికల శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## మీడియా రంగ సేవలు వేలకట్టలేనివి




హైదరాబాద్, ప్రజాపాలన.: సమాజంలో నాల్గవ పిల్లర్ గా(Fourth Estate) పిలువబడుతూ సామాన్యుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న మీడియా రంగ సేవలు వెలకట్టలేనివని రిటైర్డ్ ఎన్టీపీసీ ఉద్యోగి, మాస్టర్ కీ ఛానల్ టివి మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆరేపల్లి రాజేందర్, కరీంనగర్ జిల్లా అలుగునూరులో మానకొండూర్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రారంభించిన సందర్భంగా కార్యాలయాన్ని సందర్శించి మీడియా మిత్రులతో ముచ్చటించారు, ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధిగా ఉంటూ, నిజమైన వార్తలను సేకరిస్తూ బడుగుబాలహీన వర్గాలకు అండగా ఉంటున్న మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు, సమాజంలో పౌరహక్కుల సాధనలో, ప్రపంచ ఆధునీకరణ విషయంలో సామాన్యులకు సైతం సమాచారాన్ని తెలుపుతు, ఒడిదుడుకులను ఎదుర్కొంటూ సమాజ సేవచేస్తున్న జర్నలిస్ట్ సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు, మానకొండూర్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి కృషి చేయాలని అన్నారు.

## బీసీ కార్పొరేషన్లు ఏర్పటు హర్షణీయం



నరసరావుపేట. ప్రజాపాలన.: నరసరావుపేట వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం కార్పొరేషన్ చైర్ పర్సన్ గా దేవళ్ళ రేవతి ని నియమించినందుకు నరసరావుపేట వడ్డెర కులస్తులు ఘనంగాన సన్మానించారు ఈ సందర్భంగా దేవల్ల రేవతి మాట్లాడుతూ బీసీ లు అంటే బడుగులు కాదు బ్యాక్ బోన్ అని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ భావించి బీసీ లకు దసరా కానుకగా చైర్మన్ పదవి ఇచ్చారని అన్నారు,బీసీ కార్పొరేషన్ ల ఏర్పాటు తో రాష్ట్రం అభివృద్ధి పథములో దూసుకుపోతుంది అని వైస్ జగన్ కృతజ్ఞతలు తెలిపారు.ముందుగా సాతులూరు నుండి వడ్డెర యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో ఘనంగా ఊరేగింపుగా పట్టణములోకి ప్రవేశించారు, కార్యక్రమంలో నరసరావుపేట వడ్డెర సంఘం అధ్యక్షుడు చల్లా హనుమంతరావు సంఘ పెద్దలు వల్లెపు కృపారావు కుంచాల వెంకట్రావు,చల్లా శ్రీనివాసరావు కుంచాల కోటేశ్వరరావు, వల్లెపు లక్ష్మయ్య అచ్చిశివకోటి, వేముల పాండు, తన్నీరు శేఖర్ కాకుమాను సదాశివ రెడ్డి,చల్లా నాగేశ్వరరావు,వీరస్వామి,అనిల్ తదితర నాయకులు పాల్గొన్నారు

# వరద బాధితులకు ప్రభుత్వం చేయూత

బాలాపూర్ : ప్రజాపాలన : బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సమీక్ష సమావేశంలో గతంలో కురిసిన వర్షాల వల్ల వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సౌకర్యాలు కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ .....భారీ వర్షాలు వరదల వల్ల హైదరాబాద్ నగరంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎన్నో కష్టనష్టాలను గురయ్యారని వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ప్రకటించారు. వరద నీటిలో మునిగిన ప్రాంతాల్లోని ఇళ్లల్లో నివసిస్తున్నవారు. ఎంతో నష్టపోయారని ఇళ్లలోకి నీళ్లు రావడం వల్ల బియ్యం ఇతర ఆహార పదార్థాలు తడిసి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరద నీటి ప్రవాహానికి గురైన హైదరాబాద్ నగరంలో ప్రతి ఇంటికి 10 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామని మంత్రివర్యులు ప్రకటించారు. ఈ ఆర్థిక సాయం మంగళవారం ఉదయం నుంచి ప్రారంభిస్తామని వెల్లడించారు. వర్షాలు వరదల వల్ల ఇళ్లు పూర్తిగా కూలిపోయిన వారికి లక్ష రూపాయల చొప్పున ,పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు 50 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం కెసిఆర్ చెప్పారన్నారు. దెబ్బతిన్న రహదారులు ఇతర మౌలిక వసతులు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి మళ్లీ మామూలు జీవన పరిస్థితులు నెలకొనేలా చూడాలని అధికారుల్ని సిఎం ఆదేశించారు. పేదలకు సాయం అందించడం మున్సిపల్ శాఖకు ప్రభుత్వం రూపాయల 550 కోట్లు తక్షణం విడుదల చేస్తుందని సీఎం కేసీఆర్ చెప్పారు. గడిచిన వందేళ్లలో ఎన్నడూ లేనంత భారీ వర్షం హైదరాబాద్ నగరంలో కురిసింది ప్రజలు అనేక కష్టనష్టాలకు గురయ్యారు. ముఖ్యంగా నిరుపేదలు బస్తీలో ఉండేవారు లోతట్టు ప్రాంతాల్లో నివసించేవారు ఎక్కువ కష్టాల పాలయ్యారు వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రాథమిక వీధి కష్టాల్లో ఉన్న



పేదలకు సాయం అందించడం కన్నా ముఖ్యమైన బాధ్యత మరొకటి లేదు నీ కొనియాడారు. ప్రభావిత ప్రాంతాల్లోని పేదలకు ఇంటికి 10 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ జిల్లా కలెక్టర్ వారి బృందాలు వెంటనే రంగంలోకి దిగి మంగళవారం ఉదయం నుంచి ఆర్థిక సాయం అందించే కార్యక్రమాలను పర్యవేక్షించాలని ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ ను ఆదేశించారు. పేదలకు సాయం అందించడం అతి ముఖ్యమైన బాధ్యతగా స్వీకరించి హైదరాబాద్ నగరానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, మేయర్లు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు , భాగస్వామం కావాలని సీఎం చెప్పారు. నష్టపోయిన ప్రజలు ఎంతమంది ఉన్నా సరే లక్షల మందికైనా సరే సాయం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం చెప్పారు. కాబట్టి బాధితా కుటుంబాల వివరాలు అధికారులకు చెప్పి సాయం అందించాలని సిఎం కోరారు. టీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కూడా సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని బాధితులకు అండగా ఉండాలని సీఎం పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు హైదరాబాద్ నగరంలో వర్షాలు వరద బాధిత పేదలకు సాయం అందించేందుకు ఆర్థిక శాఖకు 550 కోట్లను మున్సిపల్ శాఖకు విడుదల చేసింది తెలిపారు ఈ కార్యక్రమం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, డి ఇ అశోక్ రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, టిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మహిళల అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిరంగిపురం రోడ్డు ప్రమాదాల వివరాలు సేకరణ



నరసరావుపేట. ప్రజాపాలన : గుంటూరు జిల్లా రూరల్ పరిధిలోని నరసరావుపేట నుండి ఫిరంగిపురం గ్రామము ప్రారంభము వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం ప్రాంతాన్ని పరిశీలించి న రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సభ్యులు ఆర్. బంగారయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు జిల్లా రహదారి భద్రతా కమిటీ నాన్ ఆఫీషల్ సభ్యులు ఆర్. కనక దుర్గ పద్మజ గారి కి వాట్సప్ లో వచ్చిన సమాచారం మేరకు వారి ఆదేశాలు మేరకు రోడ్డు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ప్రత్యక్ష ముగా పరిశీలించటమ్ జరిగింది అని ఈ యొక్క ప్రమాదం డ్రైవరు రోడ్డు మధ్య లో ఉన్న డివైడర్ ను గమనించకుండా వేగంగా డివిడర్ ను ఢీ కొట్టటం మూలం గా లారీ ముందు చక్రాలు విరిగి పోవడం జరిగింది అని లారీ ముందు భాగం పూర్తిగా దెబ్బతిన్నది అని ఈ ప్రమాదంలో డ్రైవర్ కు స్టిరింగ్ బలంగా వత్తు కోవడం వల్ల చిన్న చిన్న దెబ్బలు తగిలాయని సంబంధించి న వారు తెలిపారు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యన్. జి. ఓ సభ్యులు మాట్లాడుతూ డ్రైవింగ్ లో అప్రమత్తంగా ఉండాలని, దీనికోసం డ్రైవర్లకు రిఫ్రెషర్ ట్రైనింగ్ ఇవ్వాలని నూటికి80శాతం రోడ్డు ప్రమాదాలు డ్రైవరు తప్పిదాలు వల్ల జరుగుతున్నాయి అని అదే విధముగా డివిడర్ కి రిఫ్లెక్టర్స్ అమర్చలని పేర్కొన్నారు.

## మాజీ సైనికుల మరియు వితంతువుల సౌలభ్యం “”తాండ్ర సాంబశివరావు



బాపట్ల ప్రజాపాలన :బాపట్ల నియోజకవర్గ మాజీ సైనిక సోదరులకు మరియు వితంతు సోదరీమణులకు తెలియజేయునది ఏమనగా, మన బాపట్లలో మన మాజీ సైనికులలోని కొంతమంది పెద్దలు మాజీ సైనికుల మరియు వితంతువుల సౌలభ్యం కొరకు మరియు సేవల కొరకు మాజీ సైనికుల సంక్షేమ సంఘం, బాపట్ల అను పేరుతో 2004 వ సవంత్సరంలో స్థాపించి పగడ్బందీగా రెజిస్టర్డ్ చేపించి నియమ నిబంధనల బైలా కూడా తయారు చేసియున్నారు. తదనంతరం అప్పటినుండి నిరంతరంగా అసోషియేషన్ లో సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్క మాజీ సైనికునికి అదేవిధంగా వితంతువులకు సేవా కార్యక్రమాలు ఉచితంగా అందించటం జరుగుతుంది. కానీ ఈ మధ్యకాలంలో కొంత మంది స్వార్ధ పరులు మన మధ్య చీలికలు తెచ్చేవిధంగా, వారి స్వార్థం కోసం వేరే అసోసియేషన్ పెట్టామని అందులో చేరమని ఫోన్ల ద్వారా ఒత్తిడి తెస్తున్నారని కొంతమంది మాజీ సైనికులు తెలియజేస్తున్నారు. ఎప్పటినుండో ఉన్న అసోసియేషన్ ని కాదని ఇప్పుడు వేరే కుంపటి పెట్టవలసిన అవసరం ఏముంది అని నిలదీసే సమయం తొందరలోనే ఉంది అని తెలియజేద్దాం . కావున బాపట్ల నియోజకవర్గ మాజీ సైనిక సోదరులకు మరియ వితంతు సోదరీమణులకు తెలియజేయునది ఏమనగా దయచేసి కొత్త వ్యక్తులు మరియు మధ్యవర్తుల మాటలు నమ్మవద్దని, ఎప్పటినుండో సేవలు అందిస్తున్న మన పాత అసోసియేషన్ లోనే సభ్యత్వం తీసుకోమని కొరటమైనది.

# మానవీయ కోణంలో విధులు నిర్వర్తించండి

## జిల్లా ఎస్ పి ఎం.నారాయణ





వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 ( ప్రజాపాలన) : మానవీయ కోణంలో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్ పి ఎం.నారాయణ సూచించారు. జిల్లా ఎస్పి కార్యాలయంలో సోమవారం మానవీయ కోణంలో, మానవత దృక్పథముతో విధులు నిర్వర్తించి పోలీస్ సేవలతో ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలని హితవు పలికారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 9 నెలల శిక్షణను ముగించుకొని నూతన ఉత్సాహముతో యువ పోలీసు కానిస్టేబుల్ సిబ్బంది రిపోర్ట్ చేయడము జరిగిందన్నారు. వికారాబాద్ జిల్లాకు వచ్చిన నూతన పోలీసు కానిస్టేబుల్స్ ఏఆర్ పురుషులు 67, ఏఆర్ ఉమెన్02, సివిల్ పురుషులు 148, ఉమెన్ సివిల్ 76, మొత్తము (292) మంది సిబ్బందితో సోమవారం జిల్లా శిక్షణ కేంద్రములో సమావేశము ఏర్పాటు చేశారు. ఎంతో మంది పోటీ నుండి ఉద్యోగము సాధించి 9 నెలల శిక్షణను పూర్తి చేసుకొని మీ సేవలను ప్రజలకు, పోలీసు శాఖకు అందించుటకు వచ్చినందుకు చాలా సంతోషముగా ఉందన్నారు. నూతన ఉత్సాహముతో పని చేస్తూ ప్రజల పట్ల మానవత దృక్పథముతో ఉంటూ పిఎస్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారులతో ఎటువంటి తారతమ్యభావముతో ఉండకుండా పని చేసి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. ఎవ్వరూ కూడా ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించకూడదని, పోలీసులో ఎదురయ్యే ప్రతి సమస్యను చాకచక్యముగా ఆలోచన పరంగా సుహృదభావముతో మెలగాలని అన్నారు. పోలీసు క్రమ శిక్షణకు వ్యతిరేకంగా పనిచేయకూడదనీ, అధికారుల సూచనల ప్రకారము సక్రమంగా విధులు నిర్వర్తించి సర్వీస్ నందు ఎటువంటి రిమార్క్స్ లేకుండగా పని చేస్తూ తమ ఆరోగ్యము పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉద్యోగానికి ,తల్లిదండ్రులకు పోలీసు శాఖకు మంచి పేరు వచ్చే విధంగా పనిచేయాలని హితవు పలికారు. సమయభావముతో విధులు నిర్వర్తించి పోలీసు శాఖకు ముల స్థంబాలుగా, విధులను అంకిత భావముతో, దృడసంకల్పముతో ఎటువంటి నిర్లక్ష్యము చేయకుండగా తమ విధులను నిర్వర్తించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా పిఎస్ ల నందు 5 సం ,, ల సర్వీస్ పూర్తి చేసుకున్న (60 మంది) సిబ్బందికి బదిలీల్లో భాగంగా జిల్లా కార్యాలయములోని కాన్ఫరెన్స్ హాల్ నందు కౌన్సిల్లింగ్ నిర్వహించడము జరిగింది. ఇట్టి కౌన్సిల్లింగ్ నందు సిబ్బంది యొక్క అభ్యర్థనల మేరకు ఎస్పి నూతన పోస్టింగ్ లను ఇవ్వడము జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి, డిఎస్పి వికారాబాద్ , ఆర్ఐఎస్, సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారులారా వీధులను శానిటైజ్ చేయండి

కంచికచ ర్ల అక్టోబర్ 19(ప్రజాపాలన) కీసర గ్రామంలో రోజు రోజు కు పెరుగుతున్న కరో నా కేసుల సంఖ్య జిల్లా కలెక్టర్ కీసర గ్రామాన్ని కంటోన్మెంట్ జోన్గా ప్రకటించిన ప్రజలకు కరోనా పై స్థానిక సంబంధిత అధికారులు అవగాహన కల్పించకపోవడంతో హోటల్ పాల కేంద్రాలు షాపుల వద్ద మాస్కులు లే కుండా గుంపులు గుంపులుగా సంచరిస్తు న్నారు ఓ ప్రభుత్వ అధికారులు నాయకు లారా ఏ రోగం ఎటునుంచి వస్తుందో తెలియని మా అమాయక ప్రజలకు కరోనా వై రస్ పై మరొకసారి అవగాహన కల్పించి కరో నా మహమ్మారి బారిన పడకుండా మమ్మల్ని రక్షించండి మహాప్రభూ అలాగే కరోనా పాజిటివ్ నిర్ధారణ అయిన స్థానిక వీధుల్లో ప్రజలు సంచరించకుండా చర్యలు తీసుకో వాలని ప్రజలు కోరుతున్నారు అలాగే అల్ప పీడన వలన కురిసిన భారీ వర్షాల కు వీధు ల్లో నీళ్లు నిల్వ ఉండడం వలన కొత్త రోగా లు ప్రబలుకునే అవకాశం ఉంది కాబట్టి పం చాయ తీ అధికారులు తక్షణమే స్పందించి వీధుల్లో శానిటైజర్ బ్లీజింగ్ పిచికారి చేయా లని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ

# కార్యక్రమం-2021 ప్రణాళికబద్ధంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి





మంచిర్యాల జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 19, ప్రజాపాలన:ప్రభుత్వం చేపడుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం-2021 ను సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికబద్ధంగా నిర్వహించి ఎలాంటి అవకతవకలు లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు జిల్లా అధికారులతో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 01.01.2021 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన పౌరులను ఓటర్లుగా నమోదు చేయడంతో పాటు ఓటరు జాబితా సంక్షిప్త సవరణ చేపట్టడం కోసం కార్యచరణ రూపొందించడం జరిగిందని, దీని సంబంధిత అధికారులు రాజకీయ పార్టీల నాయకుల సమన్వయంతో కార్యక్రమం పూర్తి చేయాలని తెలిపారు. తేది : 10-08-2020 నుండి 31-10-2020 వరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ, పేరు మార్పు, పోలింగ్ కేంద్రాలను వేరే ప్రదేశానికి మార్చుటకు ప్రతిపాదనలు తయారు చేయడం, డి.ఎస్.ఈ., ఈ.పి.ఐ.సి.లలో తేడాలను తొలగించడం, హేతుబద్దీకరించిన పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం నుండి అనుమతులు పొందడం జరుగుతుందని, తేది : 01-11-2020 నుండి 15-11-2020 వరకు ఫార్మాట్ 1 నుండి 8 తయారు చేయడం, సప్లిమెంట్స్, సమీకృత ఓటరు జాబితా తయారీ జరుగుతుందని, తేదీ : 16112020 న సమీకృత ఓటర్ల జాబితా ముసాయిదా ప్రచురించడం, 16-11-2020 నుండి 15-12-2020 వరకు జాబితాపై వాదనలు, అభ్యంతరాల నమోదుకు గడువు ఉంటుందని, ఈ గడువు సమయంలో రెండు శనివారాలు, రెండు ఆదివారాలలో ఓటర్ల నమోదుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తేది : 05012021 న క్లయిమ్, అభ్యంతరాలు పరిష్కరించడం జరుగుతుందని, 14012021 న తుది జాబితా ప్రచురణకు ఎన్నికల సంఘం అనుమతి పొంది డేటాబేస్ను అప్డేట్ చేసి ఓటర్ల జాబితా ముద్రణ, 15012021 న ఓటర్ల జాబితా తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 23వ తేదీ లోగా పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ, పోలింగ్ కేంద్రాల పేరు మార్పు, వేరే ప్రదేశానికి మార్చేందుకు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో చర్చించి వారి సలహాలను స్వీకరించి తుది ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల సవరణ కోసం జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు 002-చెన్నూర్ (225 పోలింగ్ కేంద్రాల పరిధిలో లక్షా 74 వేల 312 మంది ఓటర్లు), 003-బెల్లంపల్లి (222 పోలింగ్ కేంద్రాల పరిధిలో 1 లక్షా 61 వేల 190 మంది ఓటర్లు), 004-మంచిర్యాల (279 పోలింగ్ కేంద్రాల పరిధిలో 2 లక్షల 51 వేల 512 మంది ఓటర్లు)లలో మొత్తంగా పోలింగ్ కేంద్రాల పరిధిలో 5 లక్షల 87 వేలు 14 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 2 లక్షల 95 వేల 241 మంది పురుషులు, 1 లక్షల 24 వేల 892 మంది మహిళలు, 20 మంది ఇతరులు ఉన్నారని, ప్రతి 1500 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఉంటుందని తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం-2021 ను సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికబద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు రమేష్, శ్యామలాదేవి, సి విభాగం పర్యవేక్షకులు రజని, ఎన్నికల డిప్యూటీ తహశిల్దార్ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

bahujan bazaar
(a unit of sneha group of organization Since - 2001)
బహుజన సాహితీ ప్రియులకు శుభవార్త!!!
మీ ఇంటి వద్దకే బహుజన సాహిత్యాన్ని
చేరవేస్తుంది బహుజన్ బజార్
సాహిత్యాన్ని చదవండి-చదివించండి
సమాజాన్ని మేల్కొల్పండి
బహుజన రాజ్యాధికారానికి ముందడుగు
వేయండి.బహుజన సాహిత్యాన్ని చదవడం
ద్వారా అందరం చైతన్యవంతులమవుదాం.
www.bahujanbazaar.in లో
లాగిన్ అయ్యి మీ పేరును ఈరోజే
నమోదు చేసుకోండి.
జై భీమ్ జై పూలే జై బహుజన
Bahujanbazaar : 6.2-29/3/12, 3rd floor, Doulat plaza, lakidikapool,hyderabad-04
www.bahujanbazaar.in 04023233989

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 20, అక్టోబరు 2020

# వృద్ధి, మాంద్యం వలన కలిగే వైకల్యం

పెట్టుబడిదారీ వ్యవస్థలో ఒకవైపు వృద్ధి జరుగుతున్నప్పుడు రెండోవైపున అచ్చమైన పేదరికం కూడా పెరుగుతుంది. ఈ విషయాన్ని గురించి మార్క్స్ తన 'పెట్టుబడి' గ్రంథంలో ఈ విధంగా పేర్కొన్నారు.

''ఒకవైపు సంపద పోగుబడుతున్న సమయంలోనే మరోవైపు హీనమైన పరిస్థితులు, కార్మికులపై పీడన, బానిస చాకిరీ, అజ్ఞానం, క్రూరత్వం, నైతిక పతనం పోగుబడతాయి. ఏ వర్గమైతే తాను చేసిన ఉత్పత్తినే ''పెట్టుబడి'' రూపంలో అందిస్తుందో, ఆ వర్గమే ఈ హీన పరిస్థితులను ఎదుర్కొంటుంది.'' ఇంకా మార్క్స్ ఇలా అన్నాడు ''ఉత్పాదక పెట్టుబడి పెరుగుతున్నకొద్దీ తమకు పనులు కావాలని డిమాండు చేసే హస్తాల అరణ్యం ఇంకా విస్తరిస్తుంది. అయితే అందులోని హస్తాలు మాత్రం అంతకంతకూ వొట్టి వుల్లల్లా తయారౌతాయి'' (వేతన శ్రమ, పెట్టుబడి).

మన భారతదేశ అనుభవం సైతం దీనినే ధృవపరుస్తోంది. నయా ఉదారవాద కాలంలో చాలా వేగంగా పెట్టుబడి పోగుబడిందని, ఫలితంగా జిడిపి వేగంగా పెరిగిందని అందరూ అంగీకరిస్తారు. మన దేశ ఆర్థిక చరిత్రలో ఒక కొత్త శకానికి తెర తీసిన కాలంగా చాలా మంది దీనిని పరిగణిస్తారు. అయితే సరిగ్గా ఇదే కాలంలో అచ్చమైన పేదరికం కూడా పెరిగింది. వలస పాలన కాలంలోని చివరి 50 సంవత్సరాలలో తలసరి ఆహార ధాన్యాల లభ్యత చాలా దారుణంగా పడిపోయింది. స్వతంత్రం వచ్చాక ఆ పరిస్థితిని మార్చి క్రమంగా తలసరి ఆహార ధాన్యాల లభ్యతను పెంచుకుంటూ వచ్చాం. 1991 నాటికి ఇది ఒక స్థాయికి చేరుకుంది. అయితే ఆ తర్వాత మళ్ళీ ఇంతవరకూ 1991 నాటి స్థాయికి చేరుకోలేదు.

ఆహారధాన్యాల వినియోగానికి సంబంధించిన గణాంకాలు ఇంకా స్పష్టంగా పరిస్థితిని తెలియజేస్తున్నాయి. దేశంలో సరళీకరణ విధానాల అమలు ప్రారంభం అయ్యాక మొదటిసారి భారీగా జాతీయ శాంపిల్ సర్వేను 1993-94లో నిర్వహించారు. దాని ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక స్థాయికి దిగువనే ఉండిపోయిన ప్రజానీకం 58 శాతం ఉన్నారు. అంటే వీరంతా తలకు 2200 క్యాలరీల శక్తిని ఇచ్చే ఆహారాన్ని రోజుకు పొందలేకపోయిన వారు. మళ్ళీ అటువంటి భారీ స్థాయిలో శాంపిల్ సర్వే జరిగింది 2011-12లో. అప్పుడు వచ్చిన గణాంకాలను చూస్తే వీరి శాతం 58 నుండి 68 కి పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో పేదరిక స్థాయి (అంటే తలకు రోజుకు 2100 క్యాలరీల శక్తినిచ్చే ఆహారాన్ని పొందలేకపోవడం)కి దిగువన ఉన్నవారు 1993-94లో 57 శాతం ఉంటే వీరి సంఖ్య 2011-12 నాటికి 65 శాతానికి పెరిగింది. క్లుప్తంగా చెప్పాలంటే నయా ఉదారవాద కాలంలో అచ్చమైన పేదరికం (దీనిని కొలవడానికి అత్యంత ప్రాథమికమైన కొలబద్ద ఆకలే) పెరిగింది. అధికారికంగా కూడా పేదరికాన్ని ఆహార లభ్యతను బట్టే అంచనా వేస్తారు. అయితే ఇటీవల ఈ విధంగా అంచనా వేయడం ఈ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెడుతోంది. అందుకే దీనిని కప్పిపుచ్చి రకరకాల గిమ్మిక్కులతో పరిస్థితిని అందంగా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తున్నారు.

అసమానతలపై జరిగిన ఇతర అధ్యయనాలు కూడా ఈ నిర్ధారణనే బలపరుస్తున్నాయి. ఫ్రెంచి ఆర్థికవేత్తలు పికెట్టీ, ఛాన్సెల్ చేసిన ఒక అధ్యయనం ప్రకారం మన దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం వ్యక్తుల ఆదాయం జాతీయ ఆదాయంలో 22 శాతంగా ఉంది. ఇది 2013 నాటి పరిస్థితి. అదే 1982లో చూసుకుంటే వీరి వాటా 6 శాతం మాత్రమే ఉంది. సరళీకరణ కాలంలో మన దేశంలో అసమానతలు ఎంత తీవ్రంగా పెరిగాయో ఇది తెలియజేస్తోంది. వాస్తవానికి ఈ కాలంలో ఇది పేదరికం పెరగడానికి కూడా దారితీసింది.

ఈ పేదరికం ఏ తీరున పెరుగుతుందో మార్క్స్ స్పష్టంగా వివరించి చెప్పారు. చిన్న తరహా ఉత్పత్తిదారులు, ముఖ్యంగా రైతులు దివాలా ఎత్తి ఉద్యోగాల కోసం పట్టణాలకు వలసపోతారు. అక్కడ వీరందరికీ సరిపడా ఉద్యోగాలు ఉండవు. పట్టణాల్లో అప్పటికే ఉన్నకార్మికుల కుటుంబాల లోనూ ఉద్యోగార్థులు పుట్టుకొస్తారు. వీరంతా కలిసి పెద్ద నిరుద్యోగ సైన్యం అవుతారు. ఉద్యోగాల కోసం అప్పటికే పనులు చేస్తున్నవారితో వీరంతా పోటీ పడతారు. అందుకే వీరిని రిజర్వు కార్మిక సైన్యం అని మార్క్స్ అన్నారు. ఈ పోటీ వలన కార్మికులు తమ జీతాలను పెంచుకోడానికి బేరసా రాలాడే శక్తిని కోల్పోతారు. దాని పర్యవసానంగా అసమానతలు, పేదరికం పెరుగుతాయి. వృద్ధి రేటు పెరిగినప్పుడు దాని కారణంగా పేదరికం, అసమానతలు పెరిగితే, ఆ వృద్ధిరేటు తగ్గినప్పుడు పేదరికం, అసమానతలు తగ్గాలి కదా అని వాదించేవారున్నారు. ఈ వాదన తప్పు. నిజానికి వృద్ధితోబాటు పేదరికం పెరుగుతుంది. అదే సమయంలో వృద్ధి తగ్గినప్పుడు పేదరికం మరింత ఎక్కువగా పెరుగుతుంది. పెట్టుబడిదారీ వృద్ధి జరుగుతున్నప్పుడు చిన్న ఉత్పత్తిదారులు, రైతులు దివాలా తీసి, ఆ క్రమంలో పేదరికం పెరుగుతుంది. వారు తమ భూములను, ఇతర ఆస్తులను కోల్పోకపోయినా వారి ఆదాయాలు తగ్గిపోతూంటాయి. అందుచేత తగ్గిన ఆదాయా లతో బతకలేక వలసలు పోతారు. అదే వృద్ధిరేటు తగ్గిపోయినప్పుడు అలా తగ్గినందు వల్ల... ఈ చిన్న ఉత్పత్తిదారుల ఆదాయాలేమీ పెరిగిపోవు సరికదా మరింత తగ్గిపోతాయి. అయితే అలా తగ్గిపోడానికి కారణాలు వేరు.

ఒక చిన్న ఉదాహరణ తీసుకుందాం. ఒక రైతు పండించిన పంట విలువ రూ.200 అనుకుందాం. ఆ పంటను సాగు చేసేందుకు రూ.100 పెట్టుబడి అయిందనుకుందాం. అప్పుడు అతని నికర ఆదాయం రూ.100 అవుతుంది. వృద్ధి జరుగుతున్న క్రమంలో వైద్యం ప్రైవేటీకరణ అయినప్పుడు అతని వైద్య ఖర్చులు పెరుగుతాయి. ఆ తర్వాత వృద్ధి రేటు తగ్గిందనుకుందాం. అలా తగ్గినంత మాత్రాన అతని వైద్య ఖర్చులేమీ తగ్గిపోవుకదా. కాని వృద్ధిరేటు తగ్గినందువలన అతని పంటకు అంతకు ముందు వరకూ వచ్చిన ధర మాత్రం రాదు. ఫలితంగా అతని నికర ఆదాయం తగ్గిపోతుంది. వృద్ధిరేటు పెరుగుతున్న కాలంలో... వైద్యం ప్రైవేటీకరణ వలన అతని ఆదాయం తగ్గిపోతే ఇప్పుడు, వృద్ధిరేటు తగ్గిన కారణంగా అతని పంటకు రేటు తగ్గిపోయి, అతని ఆదాయం మరింత తగ్గుతుంది. వృద్ధిరేటు పెరిగినప్పుడు అతని పేదరికం పెరిగింది. ఇప్పుడు వృద్ధిరేటు తగ్గినందువలన అతని పేదరికం మరింత పెరిగింది. అదే విధంగా ఒక కార్మికుడు పొందే ఆదాయం రెండు అంశాల మీద ఆధారపడి వుంటుంది. ఒకటి- అతనికి ఒక పనిదినానికి వచ్చే వేతనం. రెండవది- అతనికి పని దొరికే దినాల సంఖ్య. వృద్ధి రేటు పెరుగుతన్న కాలంలో అతనికి రోజుకు ఇచ్చే వేతనం తగ్గి అతని పేదరికం స్థాయి పెరుగుతుంది. వృద్ధిరేటు తగ్గినప్పుడు అతని రోజువారీ కూలీ రేటు ఏమీ పెరగదు సరికదా అతనికి దొరికే పని దినాలు సైతం తగ్గిపోతాయి. అందువలన వృద్ధిరేటు తగ్గినప్పుడు అతని పేదరికం మరింత పెరుగుతుంది. ఆర్థిక మాంద్యమూ, ఉత్పత్తి తగ్గిపోవడమూ ఆ విధంగా అదనపు పాత్ర పోషించి వృద్ధి సమయంలోనే పెరుగుతున్న పేదరికాన్ని ఆ తర్వాత కాలంలో (వృద్ధి రేటు తగ్గిన కాలంలో) మరింత పెంచుతాయి.

ఒకవేళ మళ్ళీ వృద్ధిరేటు పుంజుకుంటే అప్పుడైనా పేదరికం తగ్గవచ్చు కదా? అనడిగేవారున్నారు. నిరుద్యోగం తగ్గి ప్రజల ఆదాయాలు పెరిగితే పేదరికం కొంత తగ్గవచ్చునని అనిపిస్తుంది. కాని ఇది పొరపాటు అభిప్రాయమే అవుతుంది.

ఇప్పుడు నయా ఉదారవాద పెట్టుబడిదారీ విధానం ఎదుర్కొంటున్న సంక్షోభం పది, పదిహేనేళ్ళకు ఓమారు వచ్చే సంక్షోభం వంటిది కాదు. ఇది వ్యవస్థీకృతమైన సంక్షోభం. నయా ఉదారవాద విధానానికి ఇక ముందు దారులన్నీ మూసుకుపోయాయి. కోవిడ్-19 మహమ్మారి మునురుకోక మునుపే వృద్ధిరేటు పతనం వలన పేదరికపు స్థాయి బాగా పెరిగింది. దీని నుండి ఆటోమేటిక్‌గా బైటపడడం సాధ్యం కాదు. ప్రజల కొనుగోలుశక్తిని పెంచితే తప్ప కోలుకోవడం సాధ్యం కాదు. దీనికి నయా ఉదారవాద విధానం అనుమతించదు. అందుచేత తిరిగి గతంలో మాదిరిగా వృద్ధిరేటు సాధించడం కుదరదు.

ఈ మాంద్యం కాలంలో పేదరికం ఏ విధంగా పెరిగిందో తెలియజేసే సమాచారాన్ని మీకు ఇస్తాను. 2011-12 సంవత్సరంలో గ్రామీణ, పట్టణ పేదరికం ఏ విధంగా ఉండిందో మీకు ముందే తెలియజేశాను. ఆ తర్వాత మళ్ళీ 2017-18లో సర్వే చేశారు. 2011-12తో పోల్చితే 2017-18 నాటికి గ్రామీణ ప్రజల వినిమయ శక్తి 9 శాతం పడిపోయిందని ఆ సర్వే నిర్ధారించింది. ఆ గ్రామాల్లోని ధనవంతుల సంపద ఎటూ పెరిగే వుంటుంది గనుక గ్రామీణ పేదల వినిమయ శక్తి ఇంకా ఎక్కువే తగ్గిపోయి వుండాలి. ఈ నిర్ధారణ ఎంత కీలకమైనదంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆ సర్వే వివరాలను ప్రజలకు అందకుండా దాచిపెట్టింది. అవే వివరాలు ప్రజలకు తెలిస్తే ప్రభుత్వం సమాధానాలు చెప్పుకోలేక చాలా ఇరుకున పడి వుండేది.

ఇక రెండో సమాచారం దీర్ఘకాలంగా వేధిస్తున్న నిరుద్యోగం గురించి. కోవిడ్-19 రాకమునుపే నిరుద్యోగం 6 శాతం చేరుకుంది. మన దేశంలో చాలా ఉద్యోగాలను ఇంకా చాలా ఎక్కువమంది వంతులుగా చేస్తూంటారు. అందుచేత అచ్చమైన నిరుద్యోగులు 2 లేదా 2.5 శాతం మామూలుగా ఉంటారు. అది కాస్తా ఏకంగా 6 శాతం చేరిందంటే దీని ప్రభావం ఎంత తీవ్రంగా ఉంటుందో అంచనా వేయవచ్చు. మొత్తంగా చూస్తే అటు పేదరికమూ, ఇటు నిరుద్యోగమూ ప్రస్తుత మాంద్యం మనకి అందించిన ఫలాలని చెప్పాలి.

# అసమ్మతి గళం వినిపిస్తూనే వుండాలి !



అసమ్మతి, భిన్నాభిప్రాయం, అనంగీకారం వంటివి కొత్త భావనల ఆవిర్భావానికి... నాగరికతల నిర్మాణానికి... ఏ విధంగా దోహదపడతాయి? దీన్నొక ఉదాహరణతో వివరిస్తాను. శ్రమణులు (బౌద్ధులు, జైనులు, అజ్వికులు... వంటి వివిధ తెగల వారు) వైదిక బ్రాహ్మణవాదంతో విభేదించారు. బ్రాహ్మణులు చెబుతున్న కొన్ని సిద్ధాంతాలను ప్రశ్నించడంతో ప్రధానమైన అసమ్మతి మొదలైంది. ఉదాహరణకు...దేవుని పట్ల విశ్వాసాన్ని, వేదాలు దైవం నోటి నుండి వెల్లడైనవనడాన్ని, బలులు ఇవ్వడంలోని ఆంతర్యాన్ని వారు ప్రశ్నించారు. ఆ రకంగా, విశ్వసించేవారు, విశ్వసించని వారి మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తాయి. దాంతో, శ్రమణులను నాస్తికులుగా (విశ్వాసం లేనివారిగా) పేర్కొనసాగారు బ్రాహ్మణులు. విశ్వాసానికి సంబంధించి ఈ రెండు సిద్ధాంతాలు సమాంతరంగా నడుస్తున్నాయని నా పుస్తకంలో చూపించే ప్రయత్నం చేశాను.

శ్రమణులు సర్వసంగ పరిత్యాగులు. వీరు ఆరామాలను ఏర్పాటు చేసుకున్నారు. ఇది సమాజానికి కొత్త. ఇతర మతాలు కూడా ఇలా మతాన్ని పెంపొందించగల, సామాజిక పాత్ర పోషించగల సంస్థలను స్థాపించాలన్న ఆలోచనతో స్ఫూర్తి చెందాయి. విహారాలు, ఆలయాలు, ఆశ్రమాలు, ఖంకాలు, గురుద్వారాల చరిత్ర ద్వారా...అలాగే పరస్పర పోషణ ద్వారా...మతాలు సమాజాలను ఎలా నియంత్రిస్తున్నాయనేది చాలా స్పష్టంగా గోచరమైంది. ఇవి ఆరాధనా స్థలాలు, సామాజిక నియంత్రణను అమలు చేసే సంస్థలుగా వున్నాయి. 16వ శతాబ్దానికి చెందిన ఒక సంస్కృత గ్రంథం శ్రమణులు, తురుష్కులను నాస్తిక కేటగిరీ లోకి చేర్చింది. వారిని మ్లేచ్ఛులుగా ముద్ర వేసింది. సమాజంలో అప్పటికే బాగా గుర్తింపు పొందినవారు, ఇతరులకు ఇచ్చిన ఈ గుర్తింపుతో అంగీకరించని వారిని ఇక్కడ మనం అసమ్మతికి చక్కని ఉదాహరణగా చెప్పుకోవచ్చు. దీంతో కొత్త కొత్త ప్రశ్నలు ఆవిర్భవించాయి. కొత్త సంస్థలను స్థాపించారు. కొత్త తరహా పోషణ పద్ధతులు ఆవిర్భవించాయి. అసమ్మతి వ్యక్తం చేసే గ్రూపులు సనాతనవాదులుగా మారేలా సామాజిక క్రమం ప్రోత్సహిస్తూ వచ్చింది. మతం అనేది కేవలం పుస్తకాలకు పరిమితమైనదిగా వుండిపోలేదు. ఇది సమాజానికి కూడా రూపం ఇవ్వడం ఆరంభించింది. సమాజం వల్ల మతం కూడా ఒక రూపును సంతరించుకోవడం ప్రారంభమైంది. ఇక్కడ మళ్ళీ అసమ్మతి తలెత్తింది.

ప్రస్తుతం మనం జీవిస్తున్న ఈ ప్రపంచంలో ప్రశ్నించకుండా విజ్ఞాన సముపార్జనలో పురోగతి వుంటుందా?

లేదు. ప్రశ్నలు అడగడాన్నే మనం అనుమతించక పోవడం సమాజాన్ని అస్థిరపరిచేందుకు, సంస్థలను నాశనం చేసేందుకు ఒక మార్గం. అసమ్మతి అనేది నాగరికత లోని అతి ముఖ్యమైన భాగం. నాగరికతల చరిత్రలు చూస్తే ఇది మనకు స్పష్టమవుతుంది. తాత్విక ఆలోచనల్లో, నూతన దృగ్గోచర రూపాల్లో, నూతన సాహిత్యంలో ఇదొక అత్యున్నత అంశంగా పేర్కొన్నారు. ఈ క్రమం గతం నుండి మనం నేర్చుకున్నదాన్ని, మనకు తెలిసిన దాన్ని ప్రశ్నించడాన్ని నేర్పుతుంది. సృజనాత్మకమైన పరిష్కారాలను అందిస్తుంది.

నాగరికతలనేవి ఒంటరిగానే అభివృద్ధి చెందుతాయన్నది గతంలో ఆలోచన. కానీ ఇప్పుడు, దానికి విరుద్ధంగా సంస్కృతులనేవి చైతన్యశీల స్వభావాన్ని కలిగివుంటాయని మనకు తెలుస్తోంది. జ్ఞానం పతాక స్థాయికి చేరాలంటే నాగరికతల మధ్య విస్తృతమైన కార్యాచరణ అవసరం. ఉదాహరణకు, మొదటి సహస్రాబ్ది శకం చివరిలో, యురేసియా వ్యాప్తంగా ఖగోళ శాస్త్రవేత్తలు, గణిత శాస్త్రజ్ఞుల మధ్య అద్భుతమైన విజ్ఞాన మార్పిడి ప్రారంభమైంది. ఇది, మరింత మెరుగైన వివరణలతో కొత్త ప్రశ్నలను ప్రోత్సహించింది. చాలా తరచుగా సామాజిక మార్పును ప్రవేశ పెట్టే కొత్త సాంకేతికతలకు దారి తీసేది. ఉదాహరణకు, ప్రశ్నించిన ఫలితంగానే ఆస్ట్రోల్యాబ్‌ను ఆవిష్కరించారు. దీనివల్ల సముద్ర జలాల్లో రాకపోకలు సులభతరం అయ్యాయి. ఫలితంగా యురేసియాలో వాణిజ్యాన్ని ప్రభావితం చేసింది.

షహీన్‌బాగ్ మహిళల మాదిరిగా అహింసాత్మకమైన అసమ్మతి వాణి మరింత బాగా వినిపిస్తుందా? ఇది మీకు గాంధీని ఎందుకు గుర్తు చేస్తుంది?

ఎటువంటి హింస లేకపోతే అసమ్మతి అనేది ఎప్పుడూ శక్తివంతమైనదే. అసమ్మతిని నివారించేందుకు హింసతో దాన్ని తోసిపుచ్చుతారు. మూలం ఏదైనప్పటికీ హింస వల్ల భయానికి బీజం పడుతుంది. అది నియంత్రించలేని విపత్తు స్థాయికి పెచ్చరిల్లుతుంది. అసమ్మతివాదులు సాధారణంగా హింసకు పాల్పడ్డం కంటే నైతిక స్థైర్యంతో వుంటారు. ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించేటపుడు వారు నైతిక స్థైర్యాన్ని కోల్పోతే, అసమ్మతి నోరు మూయించేందుకు గానూ వారు హింసకు పాల్పడేందుకు ప్రయత్నించవచ్చు. ఎమర్జన్సీ సమయంలో మనం ఇదే పరిస్థితిని ఎదుర్కొన్నాం. ఇది మళ్ళీ ఉత్పన్నమవుతుందా లేదా అని చాలా మంది అడిగారు.

భీమా-కోరెగావ్ సమావేశానికి సంబంధించి అల్లర్లను రెచ్చగొట్టారని ఆరోపించిన 11 మంది కార్యకర్తల్లో 9 మందిని రెండేళ్ళ క్రితమే జైల్లో పెట్టారు. మరికొంతమంది ఇప్పుడు వారితో కలిశారు. అక్కడ విచారణే లేదు. హెబియస్ కార్పస్ పిటిషన్ లేదు. ఆ అల్లర్లు జరిగినపుడు వారు అసలు ఆ ప్రాంతంలోనే లేరు. ఎలాంటి బహిరంగ ఉపన్యాసాలు ఇవ్వలేదు. ఎక్కడ అవసరమో అక్కడ సామాజిక న్యాయానికి మద్దతుగా సుదూరం నుండి వారు పని చేశారు. కానీ, ప్రత్యేకంగా ఒక మతానికి చెందిన వారిని కాల్చి చంపాలంటూ తమ ప్రేక్షకులను కోరేలా బహిరంగ ఉపన్యాసాలు ఇచ్చేవారిని మాత్రం ఈ అధికార పరిరక్షకులు ఏమీ చేయలేకపోయారు. వివక్షత అధికారం పట్ల భయాన్ని పెంచుతుంది. ఈనాడు గాంధీ గురించి, ఆయన కాలం గురించి ఎందుకు గుర్తు చేసుకున్నారని మీరు నన్ను అడిగారు. అధికారం పట్ల భయం మునుపటి సందర్భాలను రేకెత్తిస్తుంది. గాంధీ, ఇతర నేతలు బ్రిటీష్ ప్రభుత్వ వ్యవస్థ పట్ల ప్రజలకు గల భయాలను పోగొట్టారు. సత్యాగ్రహం రూపంలో తమ ఉనికిని చాటేందుకు ప్రజలకు ఒక ప్రత్యామ్నాయ మార్గాన్ని వారు అందచేశారు. వలస వ్యతిరేక జాతీయవాదులు పెట్టిన బహిరంగ సమావేశాలకు మనం హాజరయ్యాం. ఆ సమావేశాల్లో ప్రతిధ్వనించిన నినాదాలు-ఇంక్విలాబ్ జిందాబాద్, లే కే రహేంగే అజాదీ- ఇంకా మన చెవుల్లో మోగుతున్నాయి. అసమ్మతికి దృశ్యనీయత వుండాలి. కానీ అహింసాత్మకంగా వుండాలి. షహీన్‌బాగ్ అసమ్మతి మనకు కనిపించింది. అహింసాత్మకంగానూ వుంది.

వలసవాదం మతాన్ని ఏ రకంగా ప్రభావితం చేసింది?

హిందూమతం, ఇస్లామ్‌ల వలసవాద సూత్రీకరణలు ఆధునిక కాలానికి పూర్వ కాలంతో విభేదిస్తాయి. ముస్లింలు, క్రైస్తవులు మినహా మిగిలినవారందరినీ హిందువులుగానే లెక్కగట్టారు. హిందూమతం చరిత్ర అంతా సామరస్యమైన తీరులో ఒకే రీతి గల ఒకే మతంగా నిర్మించబడింది. విశ్వాసాల్లో, నిబద్ధతలో సుసంపన్నమైన వైవిధ్యతను వ్యక్తీకరించడం, కులాలు, తెగల మధ్య సంబంధాలను కలుపుకోవడం వంటి అంశాలపై అస్సలు దృష్టి పెట్టకుండానే భారతదేశంలో మతమనేది చాలా భిన్నమైన రీతిలో ఉద్భవించిందని చెప్పవచ్చు. భారతదేశ సంస్కృతుల్లో విభిన్నమైన విశ్వాస వ్యవస్థలు వున్నాయి. అవన్నీ వైవిధ్యతకు అనుగుణంగా వున్నాయి. ఇప్పుడు, మతాన్ని రాజకీయ ఎజెండాకు అనుగుణంగా వుండేలా తీర్చిదిద్దే సిద్ధాంతంగా, హిందూ రాష్ట్రాన్ని చట్టబద్ధం చేయడానికి హిందూ మతాన్ని హిందూత్వ సిద్ధాంతంగా మార్చే ప్రయత్నంతో ఈ వలసవాద పునర్నిర్మాణం మరింత లోతైన మూలాలకు చేరుతోంది.

అనిశ్చిత పరిస్థితులను మీరెలా అధిగమించారు?

పటిష్టమైన నైతికతలతో, మానవాళి (మనలో ప్రతి ఒక్కరూ) మరింత మెరుగ్గా జీవించగల పరిస్థితులతో కూడిన సమాజంలో మనం జీవించే సమయం వుంటుందని బలంగా నమ్ముతూ వచ్చాను. గత అర్ధ శతాబ్దం నుండి లేదా ఇటీవలి కొన్ని సంవత్సరాల క్రితం వరకు జరిగిన చర్చల్లో ఇది గుర్తుకు వస్తూనే వుండేది. ఈ అంశాలపై చర్చలకు ప్రాధాన్యత ఎప్పుడూ వుంది. మనం ఈనాడు భిన్నమైన ప్రపంచంలో జీవిస్తున్నాం. హింస అనేది ఇప్పుడు మన మునివేళ్ళపై వుంది. న్యాయమనే భావనలు మన వీలును బట్టి అనుకూలమైన రీతుల్లో వుంటున్నాయి. అవినీతి కోరలు న్యాయ వ్యవస్థను కూడా పట్టి పీడిస్తున్నాయి. ఇటువంటి అనిశ్చితి సమయాల్లో, భవిష్యత్ పట్ల నా విశ్వాసాన్ని సమర్థించుకోవడానికి గతకాలపు దృక్పథాన్ని అనుసరిస్తాను. విద్వేషం స్థానే ప్రేమ వుండాలని భావించే, వాదించే నేతలు మనకు వున్నారు. అటువంటి దయ, కరుణ భావనలు...మనకు గల అన్ని సామాజిక వ్యవహార శైలిల్లోని హింసను అనుమతించరాదు. ఈనాడు, ఇవన్నీ అసమ్మతి స్వరాలుగా మారిపోయాయి. భవిష్యత్ ఎలా వున్నా, ఈ గొంతులు వినిపిస్తూనే వుండాలి.

# వ్యవస్థల తప్పే...ఈ జల ముప్పు..



తుఫాన్ కంటే రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ వర్షాల ప్రభావమే పెనువిపత్తుగా మారుతోంది. నదులతో పాటు, వాగులు, వంకలు, కుంతలు పొంగి...చేలు, చెలకలు, ఆవాస ప్రాంతాలు, రహదారులు మునిగి జనజీవనం అతలాకుతలం అవుతోంది. నీటి దొరవులన్నీ మూసుకు పోవడంతో కొద్దిపాటి వర్షానికే రహదారులు, ఇళ్లు, ఆవాసాలు మడుగులౌతున్నాయి. మరోవైపు విలువైన నీటి సంపద సాగర గర్భం పాలౌతుంది. చెరువులూ మాయమైపోతున్నాయి. అక్రమ లేఅవుట్లు, విస్తారంగా కట్టడాలు, పరిశ్రమలు వెలవడం, మరోవైపు వ్యవసాయ భూముల ఆక్రమణలు, భూకబ్జాలు, ఇష్టారాజ్యంగా రియల్ ఎస్టేట్ వంటివన్నీ...పల్లానికి పారే నీటిని దిగ్బంధనం చేస్తున్నాయి. జల సిరి ప్రసాదించే నీటి మడుగులను మింగేస్తున్నాయి. నిజానికి భారీ వర్షాలే కాదు. ఓ మోస్తరు వర్షం కురిసినా రోడ్లు జలమయమయ్యే పరిస్థితి ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల దుస్థితి. ఆంధ్రాలో 900 చెరువులు, 432 చిన్ని కాలువలు...తెలంగాణలో 300 చెరువులు, 312 చిన్న కాలువలు కనుమరుగయ్యాయి. ఆంధ్రాలో ఉన్న కొల్లేరు సరస్సు ఆక్రమణల చెరలో పదవ వంతు కుంచించుకు పోయింది. ఇది వర్షాకాలంలో వందల గ్రామాలను వరద ముప్పు నుండి కాపాడి వేల ఎకరాలకు పంట నీటిని ఇచ్చేది. ఆంధ్రా తమిళనాడు సరిహద్దుల్లో ఉప్పునీటి కయ్యగా ఉన్న పులికాట్ సరస్సు కూడా అంతే! ముందు చూపు లేకపోవడం, స్వార్థం, చట్టాలు కట్టుదిట్టంగా అమలు చేయకపోవడంతో ఇలాంటి దుస్థితి ఏర్పడుతోంది. ఒకప్పుడు లోతట్టు ప్రాంతాలు, లంక గ్రామాలు మునిగేవి. ఇప్పుడు నగరాలు, పట్టణాలు గ్రామాలు కూడా మునిగిపోతున్నాయి. ఔట్‌లెట్లు లేక పొలాల్లో విలువైన పంటలు కూడా మునిగిపోతున్నాయి. ఆకాశంలలో మబ్బేస్తే గుండెల్లో గుబులు పుడుతోంది. ఎకాఎకిన నీళ్లు రోడ్ల మీంచి ఇళ్ల లోకి జొరబడటంతో సర్వం వర్షార్పణమై ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారు. నిజానికి మన దేశంలో చాలా రాష్ట్రాల్లో ఈ దుస్థితి ఉంది. సముద్ర తీర రాష్ట్రాలకి తుఫాన్లు, వర్షాలు, వరదలు సర్వసాధారణం అయినప్పటికీ ముందుచూపు, సరైన నిర్వహణ లేక పెను ప్రమాదాలు సంభవించి, అధిక సంఖ్యలో ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లుతోంది. విపత్తు నిర్వహణా సంస్థలు అలంకార ప్రాయం కావడంతో చిన్నపాటి వాన కూడా ఉప్పెనై జనావాసాల్ని ముంచెత్తుతోంది. లోతట్టు ప్రాంతాల్లో వెంచర్లు వెలవడం, పిల్లకాలువల పూడిక తీతకు సరైన ప్రాధాన్యత ఇవ్వక పోవడం, రోజురోజుకూ పెరుగుతున్న ఆవాసాల అభద్రతను ఆది లోనే గుర్తించక పోవడం జల విలయానికి కారణాలు. ఇకనైనా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ముంపు సమస్య మరింత జఠిలం అవుతుందనడంలో సందేహం లేదు. ఎక్కడ నీరు అక్కడ ఇంకేటట్టు కచ్చితంగా ప్రతీ చోటా ఇంకుడు కుంతలు తీయించాలి. పర్యావరణ పరిరక్షణ చట్టాలు, నీటి సంరక్షణ చట్టాలు ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయాలి. కాలువలు, చెరువులు, సరస్సులు, నీటి చెలమల కబ్జారాయుళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే ఆక్రమణలకు గురైన వాటిని ప్రత్యేక చట్టం ఉపయోగించి స్వాధీనం చేసుకోవాలి. పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి ఎప్పటికప్పుడు చెరువులు, కాలువలు పూడికలు తీయించాలి. వీటి పట్ల ప్రజలకు ప్రభుత్వం సరైన అవగాహన కల్పించాలి.

# పీర్జాదిగూడలోని చెరువుల సరిహద్దులపై సమావేశం

వేడిపల్లి, అక్టోబర్ 19 (ప్రజాపాలన) : తెలంగాణ రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ ఆదేశాల మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతనలో రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో సమావేశమై కార్పొరేషన్ పరిధిలోని అన్ని చెరువులు మరియు కుంటలకు సంభందించిన (సరిహద్దులను) ఎఫ్టీఎల్ లిమిట్స్ పై మ్యాప్ డిసైన్ కోరడం జరిగింది. అన్ని చెరువుల, కుంటలకు ఉండే మత్తడి సంబంధించిన డిసైన్ ప్లాన్, ప్రతి మత్తడి పై బ్రిడ్జి నిర్మాణ చేయటకు ఉన్న అవకాశాలను పరిశీలించి ప్రణాళికలు తయారు చేయాలని మేయర్ జక్క వెంకట్ రెడ్డి కోరారు. అవసరమైన మేరకు రోడ్లు త్రవ్వి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ బలపరిచి మళ్ళీ రోడ్ల పునర్నిర్మాణం చేయాలని సూచించారు.. ఉప్పల్ బస్ డిపో నుండి బండి గార్డెన్స్ ద్వారా చెరువు వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ నిర్మాణం, చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయుటకు డిజైన్లు తయారు చేయాలని కోరారు. కార్పొరేషన్ పరిధిలోని చెరువులకు వచ్చే డ్రైనేజీ నీరు, వర్షం నీరు ఎక్కడి నుండి వస్తుందో పరిశీలించి ఏవిదంగా ఆ నీటిని చెరువులోకి కలవకుండా మూసిలోని చేరేవిధంగా ప్లాన్ డిసైన్ తయారు చేయాలని సూచించారు. జటాయి, సాయి ప్రియ కాలనీ నుండి వచ్చే వరుదలను కాలనీలలోని ఇండ్లలోకి రాకుండా ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. పీర్జాదిగూడ రోడ్డును 100 ఫీట్ల రోడ్డుగా విస్తరణ చేయాలని, పాత బస్తీలో 80 ఫీట్ల రోడ్డు వేయుటకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కెఎల్ఎం నుండి పీర్జాదిగూడ చెరువు కట్ట వరకు 40 ఫీట్ రోడ్డు వేయుట, చెంగిచెర్ల, మేడిపల్లి నుండి వచ్చే వరుదలను నేరుగా మూసిలోని వెళ్ళేవిధంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ధరణి కాలనీ మేడిపల్లి రైస్ మిల్, సత్యనారాయణపురం, సాయి ఐశ్వర్య కాలనీల మీదిగా మూసిలోకి చేరే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పోచమ్మ కుంట నీరు మల్లికార్జున నగర్ కాలనీలోకి రాకుండా అరోరా కాలేజీ ప్రక్క నుండి మూసిలోని చేరే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు.

ఎఫ్టీఎల్ పరిధిలోని పట్టా మరియు రిజిస్టర్ ఆయన ప్రయివేట్ భూముల వివరాలు

నష్టపరిహారం, ప్రభుత్వ నిబందనల ప్రకారం

ఇల్లు కూలిన వారికి రూ. 1,01,900-00 లు




ఇల్లు పాక్షికంగా దెబ్బతినచో ( ప్రహరీలు కూలుటమొదలగు) రూ 5,200-00 లు

ఇండ్లలోని నిత్యవసర సామగ్రి, బట్టలకు గాను రూ. 3,800-00లు

నీటిలో చిక్కుకున్న కుటుంబాలకు నిత్యావసర సరుకుల 4000 కిట్లను అందజేయట మొదలగు అంశాలపై మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్ అనిత, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ రాజశేఖర్, మునిసిపల్ ఏఈ మహిపాల్, ఇరిగేషన్ ఏఈ పరమేష్, ఆర్ ఐ ఫణీందర్, టీపీఎస్ పావని, ముంపు ప్రాంత కార్పొరేటర్లు పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి, మద్ది యుగేంధర్ రెడ్డి, సుభాష్ నాయక్, బండారి మంజుల రవీందర్, అలువాల సరితా దేవేందర్ గౌడ్, కాడే పోచయ్య, భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీర్పేట్ పెద్ద చెరువును సందర్శించిన మంత్రి



బాలాపూర్ : ప్రజాపాలన : భారీ వర్షాల కారణంగా అతలాకుతలమైన మీర్పేట్ మున్సిపల్ కార్పరేషన్ పరధిలోని జనప్రియ మహానగర్ కీ ఆనుకొని ఉన్న పెద్ద చెరువు నిండుకుండలా మారడంతో సందర్శించిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... మీర్పేట ప్రజలకు ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం ముందుండి వారి సమస్యలు తీర్చడానికి ఆలోచిస్తూ ఇంకా రెండు రోజుల్లో వర్షం ఉన్నది నీ వాతావరణ శాఖ సూచనలు కనిపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ సురక్షిత ప్రదేశాలకు చేరాలి నీ అదేవిధంగా వారికి నిత్యావసర వస్తువులతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని సీ.ఎం ఆదేశాల మేరకు ప్రజలందరికీ ఒకటే విజ్ఞప్తి ఇక్కడ ఉన్న గొలుసుకట్టు చెరువుల వల్ల దిగువ ప్రాంతాల్లో నీట మునిగి పోతున్నాయి కావున ప్రజలందరికీ శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆలోచిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ కమిషనర్ మహేష్ భగవత్, మేయర్ దుర్గా దిపు లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మీర్పేట పోలీస్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మీర్పేట మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు,, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు టిఆర్ఎస్ అభిమానులు కో ఆప్షన్ సభ్యులు మాజీ ఎంపిటిసి లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తం



వెల్గటూర్, అక్టోబర్ 19 (ప్రజాపాలన) : ప్రజా సంక్షేమ, అభివృద్దే ధ్యేయంగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం వెల్గటూరు మండలంలోని స్తంబంపల్లి గ్రామంలో వడ్డెర కులస్తులకు భూ పంపిణీ చేసారు. వెల్గటూరు, రాజక్కపల్లె గ్రామాలో గౌడ కులస్తులకు 3 వేల ఈత మొక్కలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ నాయకత్వంలోని తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు సాగుతున్నదని మంత్రి ఈశ్వర్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదన్నారు. దీంతో ఉపాధి కోల్పోయిన గౌడ కులస్తులను ఆదుకోవడంలో భాగంగా మంత్రి మూడు వేల ఈత మొక్కలను వారికి పంపిణీ చేశారు. మండల కేంద్రంలో నిర్మించిన గౌడ సంఘం భవనాన్ని మంత్రి ప్రారంభించారు. పెద్దపల్లి ఎం.పి బోర్లకుంట వెంకటేశ్ నేతకాని, జిల్లా కలెక్టర్ జి.రవి, ఆర్.డి.ఓ మాధురి, తాసీల్ధార్ రవీందర్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జడ్పిటిసి ఏఎంసీ చైర్మన్ తెరాస అధ్యక్ష కార్యదర్శులు గౌడ సంఘం అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు సహకార సంఘం అధ్యక్షులు పాలుగొన్నారు.

## గొర్రెల పెంపకందారుల సహకార సమాఖ్య రాష్ట్ర చైర్మన్ ను సన్మానించిన అల్లే వెంకటేష్ యాదవ్

వెల్గటూర్ అక్టోబర్ 19 (ప్రజాపాలన) : తెలంగాణ రాష్ట్ర గొర్రెల పెంపకందారుల సహకార సమాఖ్య అధ్యక్షుడు రాజన్న యాదవ్ ను వెల్గటూర్ యాదవ సంఘం అధ్యక్షులు పల్లె వెంకటేష్ యాదవ్ సన్మానించారు. మొదటి సారి వెల్గటూర్ మండలానికి విచ్చేసిన సందర్భంగా యాదవసంఘం మండల అధ్యక్షుడు అల్లే వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో రాజారాంపల్లి లో ఆయనకు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం రెండో విడత గొర్రెల పంపిణి గూర్చి చైర్మన్ కు విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం గొర్రెల పంపిణి చేపట్టాలని దృఢ నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పంపిణి చేయించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ దండవేని గంగమల్లు, నాయకులు ఎలుక భగవాన్ యాదవ్, జక్కుల తిరుపతి, ఏదుల గోపాల్, జక్కుల రవి, మ్యాకల ఓదెలు, మాచర్ల రాజయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచి బొర్రా జగన్ రెడ్డి ఆర్థిక సాయం



బాలాపూర్ : ప్రజాపాలన : బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13 వ డివిజన్ లో బాలాజీనగర్ లో నిన్నా మొన్నా భారీ వర్షాల కారణంతో చాలావరకు ఇండ్లు నీట మునగడం జరిగింది. అట్టి బాధితులకు సోమవారం నాడు బొర్ర జగన్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బాలు నాయక్, మరియు కాప్షన్ మెంబర్ ఖలీల్ పాషా, స్థానిక నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిషేధిత గుట్కాలు అమ్మితే

## చట్టపరమైన చర్యలు తప్పవు:సిఐ బాబురావు



బెల్లంపల్లి(ప్రజా పాలన) : ప్రభుత్వం నిషేధించిన ?4,55,570 రూపాయల విలువ గల పొగాకు అంబర్, గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసిన తాండూర్ పోలీసులు కాగజ్ నగర్ నుండి తాండూర్ వైపు గుట్కా ప్యాకెట్లు అక్రమంగా రవాణా చేస్తున్నారు అనే నమ్మదగిన సమాచారం మేరకు తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కోట. బాబు రావు, తాండూర్ ఎస్ఐ శేఖర్ రెడ్డి, సిబ్బందితో కలసి వాహనాలను తనిఖీ చేయు చుండగా అనుమానాస్పందంగా ఒక వ్యక్తి మూట తో కనిపించగా అతన్ని అదుపులోకి తీసుకోని అతన్ని తనిఖీ చేయగా మూటలో గుట్కా ప్యాకెట్లు గుర్తించండం జరిగింది. అతనిని ఇవి ఎక్కడ నుండి తీసుకువస్తున్నావ్, ఎవరు నీకు సరఫరా చేశారు అని విచారించగా షైక్ ఇంతియాజ్ అహ్మద్ కాగజ్ నగర్ అనే వ్యక్తి వివరాలు తెలపగ రవి చెప్పిన వివరాల ప్రకారం ఇంతియాజ్ అహ్మద్ ఇంటిని తనిఖీ చేయగా 4,55,570 వేల రూపాయలు గల గుట్కా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ బాబురావు గారు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు, అంబర్ ప్యాకెట్లు, అమ్మడం మరియు. ఇండ్లల్లో దాచిపెట్టడం నేరం మరియు గ్రామాలలో గుట్కా, మద్యం, ఎవరైనా అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. గ్రామాలలోని ప్రజలు మరి యువకులు ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 కు, స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## గంగమ్మ తల్లి శాంతి పూజలు



బాలాపూర్ : ప్రజాపాలన :మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 37 వ డివిజన్ చుట్టుపక్కల ఉన్నటువంటి సంది చెరువు, మంత్రాల చెరువు పెద్దచేరువు నీటి ఉద్రిక్తం తగ్గాలని ప్రజలకు ఏలాంటి ప్రాణహాని రాకుండా ఉండాలని 37 డివిజన్ బీజేపీ కార్పొరేటర్ వోడల బాలకృష్ణ గంగమ్మ తల్లికి శాంతి పూజలు నిర్వహించారు. రాబోయే 24 గంటల్లో వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ప్రజలందరూ కూడా సురక్షిత ప్రాంతాలకు వెళ్లవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రజలు కూడా ముందస్తు చర్యలు తీసుకొని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సిందిగా కోరారు

## పంట రుణాలు అన్నిటికీ వడ్డీ లేని రుణం ఇవ్వాలి: రైతు సంఘం




చందర్లపాడుప్రజాపాలన: రైతు సంఘం కౌ లు రైతు సంఘాల ఆధ్వర్యంలో చందర్లపా డు మండల కేంద్రం కే డి సి సి బ్యాంక్ వద్ద ధర్నా నిర్వహించారు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీ ఆంజనేయులు మా ట్లాడుతూలి రాష్ట్ర ప్రభుత్వం సున్నా వడ్డీ రుణాలు ఇవ్వటంలో పూర్తిగా విఫలమైంద ని అన్నారు లక్ష రూపాయల లోపు తీసుకు న్న రైతులకు వడ్డీ లేదని చెప్పి ఇప్పుడు వ డ్డీ వసూలు చేస్తున్నారు. తరువాత మీ అ కౌంట్లో వేస్తానని చెప్పి రైతులను పెట్టు బడు ల సమయం ఉన్నప్పుడు బ్యాంకు సిబ్బంది ఇంటికొచ్చి ఇబ్బందులు పెడుతున్నారు. రై తులు ఏం చేయాలో అర్థం కాని స్థితిలో ఉ న్నారు. బంగారం పై తీసుకున్న రుణాలు కూడా వ్యవసాయ నిమిత్తం తీసుకున్న రై తులు కూడా వడ్డీ కట్టాల్సిందే నోటీసు ఇం టికి పంపిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు రైతులకు వడ్డీ లేవకుండా రైతులను మోసం చేస్తూ ఈ ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తుంది రైతులు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. కరోనా స మయంలో ప్రజలు ఇళ్ల దగ్గర నుండి బయ టికి రాన్ని సమయంలో పంటలు సరిగా పండక ఆ సమయంలో బ్యాంకు సిబ్బంది వడ్డీ కట్టాలి సంవత్సరం దాటింది అని చెప్పి ఇ బ్బందులు పెడుతున్నారు. ఇది సరైంది కా దు వడ్డీ అంటే కట్టిన వారికి ఇవ్వాలి. ఇప్పు డు వడ్డీలేని రుణాలు మంజూరు చేయాల నిఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చే స్తుంది లేనిపక్షంలో రైతులను కౌలు రైతుల ను కలుపుకొని రుణాలు వడ్డీ వర్తింప చేసే దాకా ఉద్యమం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నందిగామ నాయకులు చనుమోలు సైదులు, కౌలు రై తు సంఘం సిపిఎం పార్టీ నందిగామ కార్య దర్శి కె గోపాల్, నాయకులు రైతు సంఘం నాయకులు గడి పూడి వీర వరప్రసాద్, మ న్నేపల్లి, శ్రీనివాసరావు, సయ్యద్ కసిం, వేల్పుల ఏసోబు, సీతారావమ్మ, శివమ్మ, తది తరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎన్నికల పోస్టర్ ఆవిష్కరణ



వలిగొండ ప్రజాపాలన: మండల కేంద్రంలో రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోస్టర్ను టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు దేశపాక శ్రీనివాస్ సోమవారం ఆవిష్కరించచారు. ఈ కార్యక్రమంలోసలీంపాషా, బుంగసునీల్ పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



వలిగొండ ప్రజాపాలన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీటమునిగి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరుతూ యువ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ నాగలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అధికారులు క్షేత్ర స్థాయిలో అంచనాలు వేసి రైతులకు వరికి ఎకరాకు 30 వేలు, పత్తికి ఎకరాకు 40 వేలు నష్టపరిహారం వెంటనే అందజేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ తెలంగాణ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుగూరి సత్తిరెడ్డి మైనార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రవూఫ్ మండల పార్టీ అధ్యక్షులు బొల్లు శ్రీనివాస్ మస్కు నర్సింహ, నానచెర్ల రమేష్, కంకల శ్రీను, కొండూరు సత్తయ్య, కందుల ఆంజనేయులు, ఆలేటి కొండల్, వామణాచారి, దేశబోయిన మల్లయ్య, ఇంజమూరి లక్ష్మయ్య, లగోని వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## మెట్పల్లి ఎమ్మెల్యే ఇంటిపై దాడిని తీవ్రంగా కండిస్తున్నాం:తెరాస



జగిత్యాల, అక్టోబర్ 19 (ప్రజపాలన): జగిత్యాల జిల్లా తెరాస పార్టీ కార్యాలయంలో విలేకరులతో సమావేశంలో మాట్లాడుతు మెట్ పల్లి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఇంటిపై దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రైతుల ముసుకులో కొందరు రాజకీయ నాయకులు రైతులను రెచ్చగొడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వాలు రైతులకు ఏమి చేయలేని నాయకులు ఇప్పుడు మొసలి కన్నీళు కారుస్తూ రైతులను ఉసిగొల్పుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును రాజు చేయాలని అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ జడ్పీ ఛైర్మన్ హరీ చరణ్ రావు జడ్పీటీసీలు బాధినేని రాజేందర్ బత్తిని అరుణ జాదవ్ అశ్విని సుధారాణి మేడిపల్లి మనోహర్ రెడ్డి సంగెపు మహేష్ భూమయ్య ఎంపీపీలు కోల జమున గాజర్ల గంగారాం గౌడ్ జిల్లా తెరాస యువజన సంఘం అధ్యక్షుడు దావా సురేష్ కోలా శ్రీనివాస్ తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్రూం మంజూరు చెయ్యాలి : ముందుగంటి రవీందర్ రెడ్డి



**జగిత్యాల, అక్టోబర్ 19 (ప్రజపాలన):** జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ కి వినతి పత్రం సమర్పించారు. జిల్లా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు పట్టాలు ఇచ్చి డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలని బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి ముదిగంటి రవీందర్ రెడ్డి బీజేపీ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమానికి మద్దతుగా జర్నలిస్ట్ మిత్రులు సహకరించారని ప్రభుత్వనికి ప్రజలకు మధ్య వారదులుగా ఉంటున్న వారి సేవలను తెలంగాణ ప్రభుత్వం గుర్తించకపోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. జగిత్యాల నియోజక వర్గ పరిధిలోని అర్హులైన ప్రతి జర్నలిస్టులకు కేటాయించిన ఇండ్ల మంజూరు చేసి ఆదుకోవాలని సమ్యసలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుర్రం రాము అముద రాజు జిట్టవేని అరుణ్ గట్టపెల్లీ జ్ఞనేశ్వేర్ బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులను ఖండన

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు - పుంద్రా శ్రీనివాస్ రెడ్డి



**మల్లాపూర్, అక్టోబర్ 19 ( ప్రజాపాలన ) :** మల్లాపూర్ మండలలోని కాంగ్రెస్ పార్టీ లోని నేతలను పోలీసులు అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నట్లు సోమవారం మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుంద్రా శ్రీనివాస్ రెడ్డి మల్లాపూర్ పోలీసుస్టేషన్ ముందు అదుపులోకి తీసుకున్న మండల కాంగ్రెస్ శ్రేణుల నడుమ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించాలంటూ మెట్ పల్లిలో రైతులు తలపెట్టిన మహార్యాలీలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు నివాసంపై కొందరు రాళ్ళు విసరడం తప్పు అంటూ తదనంతరం ఎమ్మెల్యే కూడా తప్పుగా ప్రెస్ మీట్ లో మాట్లాడిన మాటలు రైతులను విమర్శించే విధముగా ఉండడం కాంగ్రెస్ నేతలలో, రైతులలో ఆగ్రహం కలిగించాయి. అటు రైతులు ఇటు ప్రతిపక్ష పార్టీలు సోమవారం మెట్ పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఇంటిని ముట్టడిస్తామని అనగా పోలీసులు ముందస్తుగా ప్రతిపక్ష నాయకులను, రైతు నాయకులను మల్లాపూర్ పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న నేతలలో పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, వాకిట సత్యం రెడ్డి, మర్రిపెల్లి మల్లయ్య నాయకులు పోలీసుల అదుపులోకి ఉన్నారు.

## బాల్య వివాహాలు, బాల కార్మికులపై అవగాహన సదస్సు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం, ప్రజా పాలన న్యూస్ :** మండల కేంద్రంలో మాచిన్న పేట అంగన్వాడి సెంటర్లో చైల్డ్ లైన్ 1098 ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాల కార్మికుల హక్కుల గురించి వివరించారు. కోవిడ్ -19 గురించి అవగాహన కల్పించారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఉండటానికి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బాల్య వివాహాల వలన కలిగే ఇబ్బందులను వారికి వివరంగా వివరించారు బాల కార్మికులు పనిచేస్తూంటే ప్రభుత్వం వారికి సంక్షేమం కోసం పాటు పడుతుందని మౌలిక వసతులు కల్పిస్తున్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 1098 సభ్యులు రమేష్, స్కూల్ టీచర్ నాగజ్యోతి, అంగన్వాడి టీచర్ బి లలిత పాల్గొన్నారు.

## నేటి నుంచి 7వ ఆర్థిక సర్వే



**మధిర, అక్టోబర్ 19, ప్రజాపాలన :** మధిర పట్టణంలో మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో 7 వ ఆర్థిక గణన సర్వే నిర్వహించడం జరిగింది. ప్రజల ఆర్థిక స్థితిగతులను తెలుసుకునేందుకు జిల్లా యంత్రాంగం ఆర్థిక గణన చేపట్టేందుకు సిద్ధమైంది. గ్రామీణ, పట్టణ ప్రా ంతాల్లో ప్రజల జీవన శైలి, నివాసం, ఆర్థిక వనరులు, వ్యా పార సమూదాయాల వంటి వివరాలు సేకరించనున్నారు. దీ ని కోసం ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లను నియమించింది. సర్వే పూర్తి చేసిన ప్రతి ఇంటిని జియోట్యాగింగ్ చేసి ఎకనామిక్ సెన్సెస్ నంబరు కేటాయిస్తారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ సైదులు, నజీర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

### జడ్పి చైర్ పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 ( ప్రజాపాలన) :** మహిళల అభ్యున్నతే ప్రథమ లక్ష్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని జడ్పి చైర్ పర్సన్ సునీతారెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లు సంయుక్తంగా తెలిపారు. సోమవారం జిల్లా పరిధిలో గల బంట్వారం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బంట్వారం మండలంలోని యాచారం, తొర్మామిడి గ్రామాలలో మెటలింగ్ రోడ్లు, సుల్తాన్పూర్ గ్రామంలో ఫార్మేషన్ రోడ్, తొర్మామిడి గ్రామంలో సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశామని వివరించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా సుల్తాన్పూర్ గ్రామంలో బతుకమ్మ నంబరాలలో పాల్గొన్నామని పేర్కొన్నారు. సుల్తాన్పూర్, తొర్మామిడి గ్రామాలలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. మహిళల అభ్యున్నతి కోసమే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నదని గుర్తు చేశారు. మహిళలు సంతోషంగా బతుకమ్మ పండుగ చేసుకోవడానికి ఏటా చీరెలను పంపిణీ చేస్తుందని అన్నారు. సిరిసిల్లలో చేనేత కార్మికులతో చీరెలను నేయించి మహిళలకు పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల చేనేత కార్మికులకు ఉపాధి లభించిందని అన్నారు. ఈ కార్యక్రమాలలో జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ రాంచెంద్రారెడ్డి, ఎంపీపీ ప్రభాకర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ సంతోష, తొర్మామిడి సర్పంచ్ స్ఫూర్తి, యాచారం సర్పంచ్ బల్వంత్ రెడ్డి, సుల్తాన్పూర్ సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ ప్రశాంతి శరణారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మల్లేశం, బల్వంత్ రెడ్డి, రాములు యాదవ్, ఖాజాపాష, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 23న హెడ్ ఆఫీసు ముందు ధర్నాను జయప్రదం చేయండి : ఐఎఫ్టియు పిలుపు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా పాలన :** ఈ నెల 23 న హెడ్ ఆఫీసు ముందు జరిగే దర్నా ను జయ ప్రదం చెయాలని కొరుతు సోమవారం బ్రాంచి కమిటి సమావేశం లో వి. ప్రవీన్ అద్యక్షత న జరిగింది. సమావేశం లో బ్రాంచ్ కార్యదర్శి యం.చంద్రశేఖర్ మాట్లాడుతు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. లాభాల్లో పయనిస్తున్న సింగరెణి కాంట్రాక్ట్ కార్మికులకు మాత్రం లాభాలా వాటా ఇవ్వకుండా మోసం చెస్తుందని వీరి శ్రమను జురుకుంటుందని విమర్శించారు .కరోనా సమయంలో విధులు నిర్వహించిన కార్మికులకు ఇన్ సెంట్ ను ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మిక చాట్టాలమార్పును కేంద్ర ప్రభుత్వం వెంటనె ఉపసంహారించుకొవాలని అన్నారు. తదితర డిమాండ్ల సాదనకై 23న హెడ్ ఆఫీస్సు ముందు జరిగే అందోళన సభ లో అధిక సంఖ్యలో కార్మికులు హాజర్తె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ముఖ్యమైన సమావేశంలో TFTU.SCCWU రాష్ట్ర ఉపాధ్యక్షులు యన్.సంజీవ్ ఏరియ అద్యక్షులు పి.సతీష్. పి.రమేష్.కె.క్రిష్టముర్తి. రాములు. రాజెందర్లు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన వృద్ధురాలి మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (ప్రజాపాలన) :** గిరిజన వృద్ధురాలి మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా ఇంచార్జ్ కె.రాఘవన్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం నల్గొండ జిల్లాలో అడవి దేవులపల్లి గ్రామంలో పోలీసులు నాటుసారా తయారీ నెపంతో గిరిజన మహిళను కొట్టి ఆమె మృతికి కారణమైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకో వాలని ఆల్ ఇండియా ట్రైబల్ ఫెడరేషన్ వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ కె రాఘవన్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాఘవ నాయక్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో అడవి దేవులపల్లి పోలీసులు సారా తయారీ చేస్తుందన్న నా నెపంతో ఉల్సాయిపాలెం గ్రామానికి చెందిన కేతావత్ సక్రీని కొట్టి ఆమె మృతికి కారణమైన పోలీసులపై కేసు నమోదు చేసి, ఆమె కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించి, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో పోలీసులు, ఎక్సైజ్ అధికారులు గిరిజనులపై తీవ్రమైన దాడులకు పాల్పడుతున్నా రని ఆ దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టలన్నారు. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సమాజం ధర్నాలు, రాస్తారోకోలు నిరసనలు తెలుపుటకు పిలుపును ఇస్తామన్నారు. అనాదిగా గిరిజనులు సారా తయారీ చేసుకొని జీవిస్తారని గుర్తు చేశారు. తాండలలో సారా తయారు చేస్తున్న వారిని గుర్తించి వారికి ఉపాధి అవకాశా లు కల్పిస్తే సారా తయారు చేయ రని వివరించారు. సారా తయారు చేసే గిరిజనులకు సొసైటీలుగా ఏర్పాటు చేసి లైసెన్సులు జారీ చే యాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం లో కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న గిరిజనులు స్వయంగా సారా కాసుకుని ఆచార వ్యవహారాలను పాటిస్తూ గిరిజన దేవతలను కొలుస్తారు అన్నారు. గిరిజన బంజారా ఆచార సాంప్రదాయాలు సంక్షేమం కోసం ప్రభుత్వాలే ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. లేకుంటే రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గిరిజనులు సంఘటితంగా ప్రతిఘటించే రోజులు వస్తాయని హెచ్చరించారు.

## రైతులకు పంట నష్టం వెంటనే చెల్లించాలి : కాంగ్రెస్ నాయకులు



**వలిగొండ, ప్రజాపాలన :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి స్థానిక తహాశీల్దార్ నాగలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. సోమవారం మండల కేంద్రంలో టిపిసిసి,డిసిసి అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపు మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి,స్థానిక తహాశీల్దారుకు వినతి పత్రం అందజేసి వర్షం వల్ల నష్టపోయిన రైతులకు అధికారులు పంట నష్టం అంచనాలు వేసి,నీట మునిగిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని,తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్ రాజు మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి బిసి సెల్ మండల అధ్యక్షుడు బొల్ల శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు కంకల కిష్టయ్య కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బండారు నర్సింహారెడ్డి నాయకులు కాసుల వెంకన్న,బత్తిని లింగయ్య, సహదేవ,పల్లెర్ల రాజు,పులిపలుపుల రాములు, చంద్రయ్య, యాదగిరి, రామసోక్కం, ఆవుల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



**మేడిపల్లి, అక్టోబర్ 19 (ప్రజాపాలన) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉప్పల్లోని పలు ప్రాంతాలు వరద ముంపునకు గురి అయ్యాయి. వరద ముంపు ప్రాంతాల్లో నిర్లక్ష్యంతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో భాధితులను సత్వరమే ప్రభుత్వం అందుకోని, వారికి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ జిహెచ్ఎంసి కార్యాలయం ముందు బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణం శాఖ ముందస్తు హెచ్చరికలు చేసిన రాష్ట్ర ప్రభుత్వము పట్టించుకోలేదని ఆవేదన వక్తం చేశారు. వరద ముంపు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి వదలి వేయడం జరిగింది. ఉప్పల్ మరియు చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్, రెడ్డిగారి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పనాల హరీష్ రెడ్డి, బిజైవైయం రాష్ట్ర నాయకులు రేవల్లి రాజు, సీనియర్ నాయకులు ధర్మారెడ్డి, శ్రీనివాస్ శర్మ, గోనె అంజయ్య ముదిరాజ్, ప్రవేశ్ సింగ్, రావుల బాలకృష్ణ, దేవసాని బాలచందర్, బోరంపేట మురళీ, హరి ప్రసాద్ గుప్తా, స్వామి యాదవ్, విఠల్, తమ్మల రమేష్, సత్యనారాయణ యాదవ్, దాసరి యాదగిరి,పలుగుల నరేష్, శ్రీధర్ గుప్తా, గోరిగె వేంకటేష్ ఉప్పల్ బిజైవైయం అధ్యక్షులు క్రాంతి కుమార్, బిజైవైయం నాయకులు ఉపేందర్ రెడ్డి, నర్సింగ్, దత్తసాయి, వంశీ, కార్తీక్ యాదవ్, హేమంత్ కుమార్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కరోన బారినుండి ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని ప్రత్యేక అభిషేకాలు



**బీరుపూర్, అక్టోబర్ 19 (ప్రజపాలన):** బీరుపూర్ మండలం కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆల యంలో స్థానిక ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ కరోనా భారి నుండి త్వరగా కోలుకోవాలని బీరుపూర్ గ్రామ శాఖ అధ్యక్షు డు పూడూరి సుధాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మంగేల గ్రామంలో గోండు ఆదివాసీ కుల సంక్షేమ సంఘ సభ్యులు వారి కుల దైవమైన భీమన్న దేవుని సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శిల్పరమేష్ హరీష్ రామచంద్రమ్ మోతిలాల్ రాము అర్చకులు ఆదివాసీ నాయకులు తెరాస కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ త్వరగా కోలుకోవాలని పూజలు



**జగిత్యాల, అక్టోబర్ 19 (ప్రజపాలన):** జగిత్యాల రూరల్ మండల్ పొలాసలోని శ్రీ పొలస్తేశ్వరాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గాజర్ల గంగారం గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి జిల్లా తెరాస యువజన విభాగం అధ్యక్షుడు దావ సురేష్ నక్క రవీందర్ రెడ్డి బాల ముకుందం ఎంపీటీసీలు సురేందర్ రెడ్డి పరశురామ్ గౌడ్ భూపెల్లి శ్రీనివాస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేడు జరుగు సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశంను జయప్రదం చేయండి




**వలిగొండ, ప్రజాపాలన :** మండల కేంద్రంలోని సాయి గణేష్ పంక్షన్ హాల్ లో నేడు ఉదయం 10 గంటలకు జరుగు సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశంను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేముల మహేందర్ కోరారు.సోమవారం వలిగొండ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు అవుతుందని అన్నారు.అనేక ప్రజా పోరాటాలు నడిపిందన్నారు.దేశంలో అనేక కార్మిక,కర్షక చట్టాలను పోరాటాల ద్వారా సాదించిందన్నారు.కూలీ పోరాటాలు నడిపిందని,దేశంలో లక్షలాదిమంది భూమిలేని పేదలకు లక్షలాది ఎకరాల భూములను పంచిపెట్టిన చరిత్ర ఉందని అన్నారు.నేడు దేశంలో,రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి,తెరాస లు అనేక ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేయాలని చూస్తుందన్నారు.వీటిపై పోరాటాలు మరిన్ని నిర్వహించేందుకు ఈ సమావేశంలో అనేక కర్తవ్యాలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ సమావేశాలకు పార్టీ శాఖ కార్యదర్శులు,మండల కమిటీ సభ్యులు,ప్రజా సంఘాల జిల్లా బాద్యులు పాల్గొనాలని కోరారు.మధ్యాహ్నం 2 గంటలకు సిపిఎం,సిపిఐ ఉమ్మడి సమావేశం ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సిర్పంగి స్వామి,మండల కమిటి సభ్యులు కూర శ్రీనివాస్,కొండే కిష్టయ్య,దుబ్బ లింగం,నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఉపన్యాస పోటీల్లో ప్రథమ బహుమతి

### జగిత్యాల ఎస్.ఎస్.వి డిగ్రీ కాలేజ్ విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి



**జగిత్యాల, (ప్రజాపాలన) :** ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు 2020 అంతర్జాతీయ వేడుకల్లో భాగంగా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట వరల్డ్ వేస్ట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అక్టోబర్ 4 నుండి 10వ తేదీలలో ప్రపంచ స్థాయిలో 70 దేశాలకు పైగా నిర్వహించే వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన ఉపన్యాస పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి స్థానిక ఎం.ఎస్.వి.ఎస్ ఇ-టెక్నో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అనే విద్యార్థిని అత్యంత ప్రతిభ చూపి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్న విద్యార్థిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా పట్టభద్ర ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు అలాగే విద్యాసంస్థల అధినేత నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.వి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ముదిగంటి నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొని ప్రథమ స్థానాన్ని కైవసంచేసుకున్న విద్యార్థిని అలాగే వారి తల్లిదండ్రులను మరియు అందుకు ప్రోత్సహించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మధిర నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన మురళి



**మధిర, అక్టోబర్ 19, ప్రజాపాలన :** మధిర సర్కిల్లో ఫ్రెండ్లీ పోలీ సింగ్ వ్యవస్థను అమల చేస్తా నని, సీఐ మురళి పేర్కొన్నా రు. మధిర నూతన సీఐగా సోమవారం బాధ్యతలు స్వీక రించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అన్యా యానికి గురైన బాధితులకు పోలీస్ అండగా ఉంటుందని, ఆయన తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నూతన సీఐ కి టౌన్ ఎస్ఐ ఉదయ్ కుమార్ ఘన స్వాగతం పలికారు.

# ప్రైవేట్ అధ్యాపక, ఉపాధ్యాయులను ఆదుకోవాలి

### యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు వివేకానంద రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (ప్రజాపాలన) :** ప్రైవేట్ అధ్యాపక, ఉపాధ్యాయులను ఆర్థికంగా ఆదుకోవాలని యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు వివేకానంద రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో భారతీయ జనతా యువమోర్చా వికారాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ ఉపాధ్యాయులు, లెక్చరర్లను ప్రభుత్వం ఆదుకొనుటకు ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని భారతీయ జనతా యువమోర్చా డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు వివేకానంద రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ బోధనోపాధ్యాయులు, అధ్యాపక బృందం జీతాలు లేక కుటుంబ సభ్యులు పస్తులు ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు తొడిగల సదానంద రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యాయులు నిరంతరం కష్టపడి రోజుకు 12 గంటల చొప్పున పని చేయించుకున్న యజమాన్యాలు ఈరోజు కరోనా విపత్కర పరిస్థితుల్లో వారిని గాలికి వదిలేయడం అమానవీయ చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతోమంది పూట గడవక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్త పరిచారు. కార్పోరేట్ కళాశాలల్లో 24 గంటలు పని చేయించుకుంటూ ఆన్లైన్ క్లాసుల పేరుతో బోధకుల శ్రమను కొల్లగొట్టి సరైన పనికి కనీస వేతనం ఇవ్వడం లేదన్నారు. పని చేయించుకొని వేతనాలు ఇవ్వకుండా మానసిక వేదనకు గురఇవ్వడం కూడా దక్కడం లేదన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం గురుదక్షిణ పేరు కింద వారికి సహాయం చేయాలని భారతీయ జనతా యువమోర్చా డిమాండ్ చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ మాధవ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాండు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, రమేష్ కుమార్, యువ మోర్చా నాయకులు విజయరాజు, సాయి చరణ్ రెడ్డి, రజినీకాంత్, పట్టణ అధ్యక్షుడు తూర్పు రాజేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి, రవీందర్ నాయకులు రాజేందర్, రమేష్, సాయి, శ్రీశైలం, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాన్ని మించిన సంపద లేదు

### పులుసుమామిడి సర్పంచ్ నారెగూడెం కమాల్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (ప్రజాపాలన) :** ఆరోగ్యాన్ని మించిన సంపద లేదని పులుసుమామిడి గ్రామ సర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నారెగూడెం కమాల్ రెడ్డి తెలిపారు. జిల్లా పరిధిలోని వికారాబాద్ మండలానికి చెందిన పులుసుమామిడి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సి.రాములు, డాక్టర్ రమణారెడ్డి, ఫార్మాసిస్ట్ శేఖర్, ఎంఎన్ఓ గోవర్ధన్, సూపర్ వైజర్ హన్మంతుగౌడ్, ఏఎన్ఎంలు ఆరతి, పాపమ్మ, శంకరమ్మ, ఆశ వర్కర్ సులోచనలతో కలిసి కరోన పరీక్షలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దంపతులు నారెగూడెం కమాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నారెగూడెం మల్లేశ్వరీలకు ముందుగా కరోన (ర్యాపిడ్ టెస్ట్) పరీక్షలు నిర్వహించగా ఇద్దరికీ నెగెటివ్ ఫలితం వచ్చింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల సౌకర్యార్థం కొరకు ప్రత్యేక అనుమతితో కరోన పరీక్షలు చేయిస్తున్నామని అన్నారు. మా గ్రామస్థులతో పాటు సమీప గ్రామాల ప్రజలు కూడా కరోన పరీక్షలు నిర్వహించుకున్నారని వివరించారు. ప్రతి ఒక్కరు మాస్కులు ధరించి, భౌతికశాస్త్రం దూరాన్ని పాటించాలని సూచించారు. చేతులను సబ్బుతోగానీ శానిటైజర్ తో గానీ శుభ్రం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యమే మహా భాగ్యంగా భావించి కరోన పరీక్షలు చేయించు కుంటే మీమీద ఆధారపడే కుటుం బాన్ని రక్షించిన వారవుతారని తెలిపారు. 71 మందికి కరోన ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందరికీ నెగెటివ్ ఫలితం వచ్చిఇం దని ఆరోగ్య సిబ్బంది తెలిపారు. 41మంది పులుసుమామిడి, 15 మంది మద్గుల్ చిట్టెంపల్లి, 15 మంది మదన్ పల్లి గ్రామాల నుండి వచ్చి కరోన పరీక్షలు నిర్వహించుకున్నారు.

## బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి బూత్ స్థాయిలో కృషి

### -రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలివేరు సాంబశివరావు



**మధిర, అక్టోబర్ 19, ప్రజాపాలన :** బీజేపీ పట్టణ కమిటీ సమావేశము. రామిశెట్టి నాగేశ్వరావు గారి ఇంటి వద్ద బీజేపీ పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్ అధ్యక్షతన జరిగిన పట్టణ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిదులుగా. బీజేపీ జిల్లా కార్యదర్శి మరియు పట్టణ ఇంచార్జ్ గుగులోత్ నాగేశ్వరావు గారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలువేరు సాంబశివరావు గారు. సమావేశానికి రావటం జరిగింది. ఈ సమావేశములో. పార్టీ సంస్థాగత విషయాలు. శక్తి కేంద్ర ఇంచార్జ్ ల నియామకం. పట్టభద్రుల ఓట్లు నమోదు పక్రియ గూర్చి చేర్చించటం జరిగింది. ఈ సందర్భముగా నాయకులు మాట్లాడుతూ. రాష్టం లో బలమైన శక్తి గా బీజేపీ పార్టీ ఎదుగుదలకు ప్రతి పోలింగ్ బూత్ అధ్యక్షలు. మరియు. కార్యకర్తలు కృషి చేయాలనీ. ఓట్లు సాధ్యమైనంత ఎక్కువగా నమోదు చేయాలనీ చుచించటం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమములో. జిల్లా ఉపాధ్యక్షులు రామిశెట్టి నాగేశ్వరావు. బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మార్సకట్ల స్వర్ణకార్, బీజేపీ జిల్లా నాయకులు కుంచం కృష్ణారావు, కోనా నరసింహారావు పట్టణ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణా, ఖాజామియా గౌసుద్దీన్ , కృష్ణ, సందీప్ తదితరులు పాల్గున్నారు.

# కామ్రేడ్ గుండా మల్లేష్ సంతాప సమావేశం



**బెల్లంపల్లి (ప్రజా పాలన) :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామ్రేడ్ గుండా మల్లేష్ సంతాప సమావేశం సోమవారం రోజున ఐబి లోని భగత్సింగ్ భవన్ లో సిపిఐ పార్టీ జిల్లా నాయకుడు మామిడాల రాజేశం అధ్యక్షతన సంతాప సభ ఏర్పాటు చేశారు . ఈ సమావేశానికి మండలంలోని అన్ని పార్టీల నాయకులు పాల్గొని గుండా మల్లేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం సిపిఐ నాయకుడు మామిడాల రాజేష్ అధ్యక్షతన ఏర్పాటు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర నాయకుడు మిట్టపల్లి వెంకట్ స్వామి మాట్లాడుతూ కామ్రేడ్ గుండా మల్లేష్ మృతి పట్ల సిపిఐ పార్టీకి తీరని లోటని గుండా మల్లేష్ చిన్నతనంలోనే సిపిఐ పార్టీ ఆకర్షితులై చిన్నతనంలోనే సిపిఐ పార్టీలో చేరి పార్టీలో అనేక పదవులు పొంది కార్మిక పక్ష నేతగా పలుమార్లు సిపిఐ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా తమ సేవలు అందించాలని పార్టీలతో సంబంధం లేకుండా ప్రజల పక్షాన ఉంటూ ఎన్నో ఉద్యమాలలో పాల్గొన్నారు గుండమ్మ లేకపోతే సిపిఐ పార్టీ ప్రజలకు తీరని లోటు అని ఆయన అన్నారు అనంతరం తాండూర్ ఎంపి ప్రణీత మాట్లాడుతూ మా చిన్నతనంలో సిపిఐ కమ్యూనిస్టు పార్టీ కల వేదికలను చూసేవాళ్ళం అప్పుడు కామ్రేడ్ ఉన్న మల్లేష్ పాడిన పాటలు మాటలు తమకు ఇంకా గుర్తున్నాయి అని పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు ఎన్నో సేవలు చేశారని కామ్రేడ్ గుండా మల్లేష్ మృతి మండలానికి తీరని లోటు అని ఆయన అన్నారు తాండూర్ జెడ్పిటిసి బానా య్య మాట్లాడుతూ కామ్రేడ్ గుండా మల్లేష్ తాండూర్ మండలం లోని రేచిని గ్రామంలో మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఎన్నో ఇబ్బందులు పడుతూ కార్మిక నాయకుడు స్థాయి నుండి సిపిఐ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజలకు ఎన్నో సేవలు చేశారని గుండా మల్లేష్ చేసిన సేవలను ప్రజలు మార్చుకోవాలి ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు చిప్ప నరసయ్య .ఏఐటీయూసీ నాయకులు తిరుపతి ఎక్స్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహేందర్ రావు .కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ సూరం రవీందర్ .టిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసి ఎస్ శంకర్ .కో ఆప్షన్ నజీ ఖాన్. ఏఐటీయూసీ నాయకులు భయమొగిలి .సిపిఎం సిఐటియు నాయకులు దాగం రాజారామ్ .బిజెపి నాయకులు చిరంజీవి . సిపిఐ మండల అధ్యక్షుడు కొండ బానేష్ .తాండూర్ ఇంచార్జ్ సర్పంచ్ నవీన్ కుమార్ .చౌటుపల్లి సర్పంచ్ చిలుముల శంకర్ .తదితర నాయకులు సిపిఐ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయసారధిరెడ్డి గెలుపునకు కృషి చేయాలి



**మధిర, అక్టోబర్ 19, ప్రజాపాలన :** త్వరలో జరగనున్న నల్లగొండ వరంగల్ ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో వామపక్ష పార్టీల అభ్యర్థి బి. జయసారధి రెడ్డి గెలుపు ద్వారానే నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్ కు న్యాయం జరుగుతుందని సిపిఐ, సిపిఎం పట్టణ కార్యదర్శులు బెజవాడ రవి బాబు, శీలం నరసింహారావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వామపక్ష పార్టీల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి విద్యావంతుడు, సీనియర్ జర్నలిస్ట్ జయసారధి రెడ్డిని గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అవలంబిస్తున్న నిరంకుశ పాలన, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే సత్తా ఉన్న జయసారధి రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త మధిర మండలం లోని అన్ని గ్రామాల్లో, పట్టణంలో పట్టభద్రులు ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీపీఎం, సిపిఐ మండల కార్యదర్శులు మందా సైదులు, ఉట్ల కొండలరావు, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రభాకర్ కొండ, మురళి వినయ్ తదితరులుపాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలంగాణలో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |


## వరద బాధితులకు సీఎం రిలీఫ్ కిట్లు పంపిణీ



**మేడిపల్లి, అక్టోబర్ 19 (ప్రజాపాలన) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉప్పల్ సర్కిల్లోని చిలుకానగర్ డివిజన్లో పలు ప్రాంతాలు వరద ముంపునకు గురి అయ్యాయి. వరద ముంపునకు గురి అయిన చిలుకానగర్ డివిజన్లోని శ్రీగిరి కాలనీ కల్వర్ట్ దగ్గర ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సీఎం రిలీఫ్ కిట్లు (నిత్యావసర వస్తువులతో పాటు దుప్పట్ల)లను స్థానిక కార్పొరేటర్ గోపు సరస్వతి సదానంద్ లతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి, టీఆర్ఎస్ నాయకులు అరటికాయల భాస్కర్, బన్నాల ప్రవీణ్, మేకల మధుసూదన్ రెడ్డి, తవిడబోయిన గిరిబాబు, సకినాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వీధులన్ని పరిశుభ్రంగా ఉండాలి మున్సిపల్ చైర్ పర్సన్ - బోగ శ్రావణి



**జగిత్యాల, అక్టోబర్ 19 (ప్రజపాలన) :** జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి దసరా పండుగ పనులను పరిశీలించారు. జంబిగద్దె మోతే చెరువు చింతకుంట చెరువు ఘాట్స్ ను పరిశీలించారు. బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా పట్టణ ప్రజలకు ప్రతి వీధిలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండ రోడ్లు డ్రైనేజీలు పారిశుద్ధ్యం శానిటేషన్ ఏప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ అధికారులకు సిబ్బందికి సూచించారు. ఆమె వెంట కమిషనర్ మారుతి ప్రసాద్ కౌన్సిలర్లు ముస్కు నారాయణ రెడ్డి గుగ్గిళ్ళ హరీష్ వల్లెపు మొగిలి క్యాదాసు నాగయ్య ఏఈ శరణ్ స్యానిటరి ఇన్స్పెక్టర్ అశోక్ మున్సిపల్ సిబ్బంధి పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకోవాలని వినతి



**మేడిపల్లి, అక్టోబర్ 19 (ప్రజాపాలన) :** భారీ వర్షాలకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ విష్ణుపూరి కాలనీ వరద ముంపునకు గురి కాగా, వరద నీటిలో మునిగిన కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతూ కాలనీ వాసులు నగర డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు స్పందించిన డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ వరద ముంపునకు గురైన కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.



## క్రేజ్ ఉన్నపుడే క్యాష్ చేసుకోవాలని డిసైడైన టాలెంటెడ్ యాక్టర్...?



సినీ బ్యాగ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలో అడుగుపెట్టి.. నిలదొక్కుకున్న వారు చాలా తక్కువ మందే ఉన్నారు. అలాంటి వారిలో టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్ ఒకరని చెప్పవ చ్చు. 'మిస్టర్ పర్ఫెక్ట్' మూవీలో చిన్న రోల్ లో కనిపించిన సత్యదేవ్.. 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' 'ముకుంద' 'అసుర' వంటి ఎన్నో సినిమాల్లో సపోర్టింగ్ రోల్స్ చేశాడు. ఆ తర్వాత పూరీ 'జ్యోతి లక్ష్మి' సిని మాతో మంచి గుర్తింపు తెచ్చుకు న్నాడు సత్యదేవ్. ఈ క్రమంలో వైవిధ్యభరిత సినిమాలు విలక్షణమైన పాత్రలను ఎంచుకుంటూ విమర్శకుల ప్రశంసలు అందు కుంటున్నాడు. 'క్షణం' 'అంతరిక్షం' 'ఘాజీ' 'బ్లఫ్ మాస్టర్' 'ఇస్మార్ట్ శంకర్' 'బ్రోచేవారె వరురా' 'సరిలేరు నీకెవ్వరు' '47 డేస్' వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. ఇటీవల ఓటీటీలో రిలీజైన 'ఉమామహేశ్వర ఉగ్రరూపస్య' సినిమాతో సత్యదేవ్ హీరోగా మరో మెట్టు ఎక్కాడు. అలానే వెబ్ వరల్డ్ లో అడుగుపెట్టి 'గాడ్స్ ఆఫ్ ధర్మపురి' 'లాక్డ్' అనే వెబ్ సిరీస్ లలో కూడా నటించాడు. ఈ నేపథ్యంలో సత్యదేవ్ కు ఉన్న డిమాండ్ మేరకు రెమ్యూనరేషన్ కూడా బాగానే డిమాండ్ చేస్తున్నా డని టాక్ వినిపిస్తోంది. 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' సినిమా తర్వాత మోస్ట్ వాంటెడ్ యాక్టర్ గా మారిపోయిన సత్యదేవ్.. క్రేజీ ప్రాజెక్ట్స్ లో హీరోగా నటించే ఛాన్స్ దక్కించుకున్నాడు. ప్రస్తుతం 'గుర్తుందా శీతాకాలం' అనే సినిమాలో స్టార్ హీరోయిన్ మిల్కీ బ్యూటీ తమన్నా తో కలిసి నటిస్తున్నాడు. ఇది కన్నడ సూపర్ హిట్ 'లవ్ మాక్ టైల్" చిత్రానికి రీమేక్ గా తెరకెక్కుతోంది. దీంతో పాటు 'తిమ్మరసు' అనే డిఫె రెంట్ కాన్సెప్ట్‌తో రానున్న సినిమాని స్టార్ట్ చేశాడు. అయితే ఇప్పుడు తాను నటించే సినిమాలకు వెబ్ సిరీస్ లకు సత్యదేవ్ సుమారు కోటి రూపా యల వరకు డిమాండ్ చేస్తున్నా డట.

## ఇటలీలో రాధేశ్యామ్.. షూటింగ్ భయానకం అన్న పూజా హెగ్డే



కరోనా దెబ్బకు యావత్ ప్రపంచమే లాక్ డౌన్ లోకి వెళ్లిపోయింది. అన్నింటికంటే ఎక్కువ దెబ్బ పడింది సినిమా ఇండస్ట్రీపైనే. అన్ని వ్యవస్థలు తెరుచుకున్నా.. సినీ ఇండస్ట్రీ మాత్రం ఇప్పటికీ కోలుకోవడం లేదు. థియేటర్లు తెరిచినా ఈగ కూడా లోనికి రావడం లేదు. ఈ క్రమంలోనే షూటింగ్ లు అయితే మొదలయ్యాయి. ఆర్ఆర్ఆర్ రాధేశ్యామ్ లాంటి చిత్రాలు షూటింగ్ జరుపుకుంటున్నాయి. ప్రభాస్-పూజా హెగ్డే జంటగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'రాధేశ్యామ్' ప్రస్తుతం ఇటలీలో షూటింగ్ జరుపుకుంటోంది. ఈ రొమాంటిక్ డ్రామా చిత్రం యూనిట్ గత 10 రోజులుగా ఇటలీలో షూటింగ్ చేస్తున్నారు. ప్రపంచంలోనే కరోనావైరస్ మహమ్మారి దెబ్బకు అంత్యంత దెబ్బతిన్న యూరోపియన్ దేశాలలో ఇటలీ ఒకటి అని అందరికీ తెలుసు. ఇక్కడ వైరస్ తీవ్రత బాగా ప్రబలి దేశ జనాభాలో మిలియన్ల మంది ఆస్పత్రి పాలయ్యారు. ఆస్పత్రులు బెడ్స్ సరిపోక ఆదేశంలోని 70 ఏళ్లు దాటిన వృద్ధులను చికిత్స చేయలేక వదిలేశారు. శవాలను కుప్పలుగా ఖననం చేసిన వీడియోలు చూశాం. వృద్ధులు చాలా మంది కరోనా ధాటికి చనిపోయారు. ఇప్పుడిప్పుడే ఆ దేశం కరోనా నుంచి కోలుకుం టోంది. అయితే కేసులు మాత్రం తగ్గడం లేదు. నమోదవుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే రాధేశ్యాం టీం అక్కడ సాహసమే చేస్తూ షూటింగ్ జరుపుకుంటోంది. కరోనా కేసుల పెరుగుదల మధ్య ఇటలీలో రాధేశ్యామ్ యూనిట్ ఎలా షూటింగ్ చేస్తున్నారో పూజా తాజాగా వెల్లడించింది.. "కరోనావైరస్ ప్రభావం ఇటలీలో చాలా తీవ్రంగా ఉంది. షెడ్యూల్ మొదటి రెండు రోజులు షూటింగ్ చాలా భయానకంగా జరిగింది. ఆ కరోనా తీవ్రతకు నేను చాలా భయపడ్డాను. తీవ్రమైన జాగ్రత్తలు పాటించిన తర్వాత షూటింగ్ చేస్తున్నాం. మొత్తం యూనిట్ సభ్యులందరూ రోజూ కరోనా పరీక్షలు చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. రోజంతా ముసుగులు తప్పనిసరి. కేవలం కెమెరా ముందు వెళ్లేటప్పుడు మాత్రమే మేము ముసుగులు తీస్తున్నాం "అంటూ రాధేశ్యామ్ షూటింగ్ కష్టాలను పూజా వివరించారు. దీన్ని బట్టి ఇటలీలో కరోనా పరిస్థితుల మధ్య రాధేశ్యామ్ షూటింగ్ భయానకంగా సాగుతోందని అర్థమవుతోంది.

## 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' ప్రీ టీజర్ వచ్చేసింది...!!



యువ హీరో అఖిల్ అక్కినేని నటిస్తున్న లేటెస్ట్ మూవీ "మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్". ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్2 బ్యానర్ పై బన్నీ వాస్ – వాసు వర్మ కలిసి నిర్మిస్తున్నారు. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వం వహిస్తున్నారు. బుట్టబొమ్మ పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తుండగా గోపీ సుందర్ సంగీతం సమకూరుస్తున్నారు. కరోనా లాక్ డౌన్ కారణంగా నిలిచిపోయిన ఈ చిత్ర షూటింగ్ ఇటీవలే తిరిగి ప్రారంభమైంది. ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన ఫస్ట్ లుక్ మరియు ఫస్ట్ లిరికల్ సాంగ్ విశేష ఆదరణ పొందాయి. ఈ క్రమంలో తాజాగా ఈ రొమాంటిక్ ఎంటర్టైనర్ ప్రీ టీజర్ రిలీజ్ చేశారు. "హాయ్ ఐ యామ్ హర్ష.. ఒక అబ్బాయి లైఫ్ లో 50 పర్సెంట్ కెరీర్.. 50 పర్సెంట్ మ్యారీడ్ లైఫ్. కెరీర్ ని సూపర్ గా సెట్ చేశా.. కానీ ఈ మ్యారీడ్ లైఫ్.. అయ్యయ్యొయ్యో.." అని అఖిల్ ప్రీ టీజర్ లో చెప్తున్నాడు. 'హర్ష' తన కెరీర్ పట్ల చాలా సంతోషంగా ఉన్నాడు.. కానీ అతను తన మ్యారీడ్ లైఫ్ గురించి ఎందుకు ఇంత టెన్షన్ పడుతున్నాడనేది తెలియాలంటే అక్టోబర్ 25 ఉదయం 11:40 గంటల వరకు వేచి చూడమని చిత్ర యూనిట్ ప్రకటించింది. మొత్తం మీద ఈ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ ప్రీ టీజర్.. పూర్తి టీజర్ ని చూడాలనే ఆసక్తిని కలిగిస్తోంది. ఇక ఈ మూవీలో బొమ్మరిల్లు భాస్కర్ గత చిత్రాల లాగానే బలమైన ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు లవ్ స్టోరీ కూడా ప్రత్యేకంగా ఉంటుందని తెలుస్తోంది. ఈ చిత్రంపై అక్కినేని ఫ్యామిలీతో పాటు అభిమానులు కూడా ఎంతగానో ఆశలు పెట్టుకున్నారు. రొమాంటిక్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' చిత్రాన్ని 2021 సంక్రాంతి సీజన్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

## మాస్ మహారాజ్ 'ఖిలాడీ' కోసం అక్కడ తగ్గాడా...?



మాస్ మహారాజ్ రవితేజ గత కొంతకాలంగా సరైన హిట్ కోసం ఎదురు చూస్తున్నాడు. 2017లో వచ్చిన 'రాజా ది గ్రేట్' సినిమా తర్వాత రవితేజ ఒక్క హిట్ కూడా అందుకోలేదు. వరుసగా 'టచ్ చేసి చూడు' 'నేల టికెట్' 'అమర్ అక్బర్ ఆంటోనీ' 'డిస్కో రాజా' సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయాన్ని చవిచూశాయి. ఈ క్రమంలో ఎలాగైనా మళ్ళీ పుంజుకోవాలన్న కసితో 'క్రాక్' అనే మూవీ చేస్తున్నాడు. రవితేజ కెరీర్లో 66వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నారు. దీంతో పాటు 'రాక్షసుడు' ఫేమ్ రమేష్ వర్మ దర్శకత్వంలో 'ఖిలాడీ' అనే మూవీని స్టార్ట్ చేశాడు. ఈ యాక్షన్ థ్రిల్లర్ ను హవీష్ ప్రొడక్షన్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కోనేరు సత్యనారాయణ నిర్మించనున్నారు. అయితే ఈ సినిమాకి రవితేజ తన రెమ్యూనరేషన్ తగ్గించాడని టాక్ వినిపిస్తోంది. ఒకప్పుడు వరుస హిట్లతో మినిమమ్ గ్యారంటీ సినిమాతో నిర్మాతల హీరో అనిపించుకున్న రవితేజ పరిస్థితి మారిపోయింది. వరుస ఫ్లాప్ లతో మార్కెట్ కూడా ముందులా లేదని తెలుస్తోంది. అందుకే ఇంతకముందు సినిమాకి సుమారు 12 కోట్ల వరకు తీసుకునే రవితేజ.. ప్రస్తుతం నటిస్తున్న 'ఖిలాడీ' మూవీకి కేవలం 8 కోట్లు మాత్రమే తీసుకుంటున్నాడట. 'రాజా ది గ్రేట్' సమయంలోనే ఈ ప్రాజెక్ట్ కోసం అడ్వాన్స్ తీసుకున్న రవితేజకు ప్రొడ్యూసర్స్ నుంచి ఇంకేం డబ్బులు ముట్టేలా లేవట. ఇక సినిమా విషయానికొస్తే 'ఖిలాడీ'లో రవితేజ సరసన యంగ్ బ్యూటీస్ మీనాక్షి చౌదరి మరియు డింపుల్ హయతి నటించనున్నారు. త్వరలోనే 'ఆర్‌టి 67' మూవీకి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించనున్నారు. ఏదేమైనా ప్రస్తుతం రవితేజ నటిస్తున్న 'క్రాక్' మరియు 'ఖిలాడీ' సినిమాలు సక్సెస్ అయితేనే రవితేజ మళ్ళీ ట్రాక్ లోకి వచ్చే అవకాశం ఉందని చెప్పవచ్చు.

## బ్లాక్‌స్కర్ట్‌లో కియారా అందాలు.. చూస్తే కళ్లు తిప్పుకోలేరు..!



కియారా అద్వానీ.. సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన 'భరత్ అనే నేను' చిత్రంతో టాలీవుడ్ లో అడుగు పెట్టింది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవడంతో వెంటనే రామ్ చరణ్ సరసన నటించే ఛాన్స్ కొట్టేసింది. 'వినయ విధేయ రామ' సినిమా పరాజయం పాలైనా కియారా అంద చందాలతో ప్రేక్షకు లను అలరించింది. కాకపోతే రెండో సినిమా బాక్సాఫీస్ దగ్గర పరా జయం పాలవడంతో తెలుగులో అవకాశాలు తగ్గాయి. అయితేనేం బాలీవుడ్‌లో దూసుకుపోతోంది. 'ఫగ్లీ' సినిమాతో తెరంగేట్రం చేసిన కియారాకి 'ఎం.ఎస్.దోని ది అన్ టోల్డ్ కహాని' బ్రేక్ ఇచ్చింది. 'లస్ట్ స్టోరీస్' సిరీస్ తో క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కిన 'కబీర్ సింగ్' సక్సెస్ తో బాలీవుడ్ లో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ స్టేటస్ దక్కించుకుంది. ఈ నేపథ్యంలో అమ్మడు కనిపిస్తే చాలు.. ఫోటోగ్రాఫర్లు తమ కెమెరాలకు పని చెబుతుంటారు. ఇప్పుడు తాజాగా హాట్ లుక్స్ తో కుర్రాళ్ల మతులు పోగెట్టే స్టిల్ ఇచ్చింది కియారా. ఆమె నటించిన 'లక్ష్మీ బాంబ్' ప్రమోషన్స్ లో భాగంగా బ్లాక్ స్కర్ట్ లో కనిపించి అందరినీ ఆకర్షించింది. ఈ ఫొటోలో ట్రెండీ అవుట్ ఫిట్స్ తో అందంగా కనిపించడంతో పాటు హాట్ గా కూడా ఉంది కియారా. 'కాంచన' రీమేక్‌గా రాఘవ లారెన్స్ తెరకెక్కించిన 'లక్ష్మీబాంబ్' సినిమాలో అక్షయ్‌కుమార్‌కి జోడిగా నటించింది. ఈ సినిమా త్వరలోనే ఓటీటీలో విడుదల అవుతున్న కారణంగా ప్రమోషన్స్ లో బిజీగా గడుపుతోంది. దీంతో పాటు కార్తీక్ ఆర్యన్ తో కలిసి 'భూల్ భూలైయా 2' అనే హారర్ కామెడీ ఎంటర్టైనర్ లో కూడా నటిస్తోంది. అలానే 'ఇందూ కి జవానీ', అక్షయ్ కుమార్ – సిధార్థ్ మల్హోత్రా హీరోలుగా నటించనున్న 'షెర్షా' సినిమాలను కూడా ఈ భామ లైన్లో పెట్టింది.

## రౌడీతో ఊర మాస్ డైరెక్టర్..? వర్కౌట్ అవుతుందా...?



టాలీవుడ్ లో మరో ఊహించని కాంబినేషన్ కి రంగం సిద్ధం అవుతోందని రూమర్స్ వస్తున్నాయి. సెన్సేషనల్ హీరో విజయ్ దేవరకొండతో ఊర మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను ఓ సినిమా చేసే అవకాశాలున్నాయని అంటున్నారు. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ వరుసగా రెండు ఫ్లాపులు రావడంతో కెరీర్ పై దృష్టి పెట్టాడని తెలుస్తోంది. ప్రస్తుతం పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో ఫైటర్ సినిమా చేస్తున్న విజయ్.. వరుసగా స్టార్ డైరెక్టర్లని లైన్లో పెడుతున్నాడు. ఇటీవలే సుకుమార్ దర్శకత్వంలో ఓ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశాడు. అలానే శివ నిర్వాణతో ఓ సినిమా చేయనున్నాడని తెలుస్తోంది. ఈ క్రమంలో బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఓ సినిమా చేసే అవకాశాలు ఉన్నాయని ఫిలిం సర్కిల్స్ లో అనుకుంటున్నారు. దిల్ రాజు బ్యానర్ లో బోయపాటి శ్రీను 'భద్ర' సినిమా చేసిన తరువాత మరో మూవీ చేయలేదు. అయితే ఇప్పటికే బోయపాటి శ్రీను దిల్ రాజుతో ఓ సినిమా చేయడానికి ఒప్పుకున్నాడట. అంతేకాకుండా విజయ్ దేవరకొండకి ఓ ప్రాజెక్ట్ కోసం దిల్ రాజు అడ్వాన్సులు ఇచ్చినట్టు సమాచారం. ఇప్పుడు ఈ ఇద్దరి కాంబోలో దిల్ రాజు ఓ సినిమా సెట్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయట. నిజానికి ఇంద్రగంటి మోహనకృష్ణ – విజయ్ కాంబోలో దిల్ రాజు ఓ మూవీ ప్లాన్ చేసాడు. అయితే 'వి' రిజల్ట్ తర్వాత అది హోల్డ్ లో పెట్టి ఇప్పుడు బోయపాటి శ్రీను – విజయ్ కాంబోలో సినిమా చేయనున్నాడట. బోయపాటి అంటే మాస్ యాక్షన్ సినిమాలే ఉంటాయి. విజయ్ ఇప్పటి వరకు అలాంటి సినిమా చేయలేదు. ఒకవేళ ఇప్పుడు ఈ రూమర్ నిజమై వీరి కలయికలో సినిమా వచ్చినా అది ఏ మేరకు వర్కౌట్ అవుతుందో అనేది ప్రశ్నార్థకమే. బోయపాటి శ్రీను ప్రస్తుతం బాలకృష్ణతో ఓ సినిమా చేస్తున్నాడు. మరోవైపు విజయ్ చేతిలోనూ చాలా ప్రాజెక్ట్స్ ఉన్నాయి. మరి ఈ కాంబో లో సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందో చూడాలి.

## 'మహా సముద్రం'లో అనూ బేబీ...!



టాలీవుడ్‌లో 'ఆర్ఎక్స్ 100' మూవీతో సెన్సేషన్ క్రియేట్ చేసిన డైరెక్టర్ అజయ్ భూపతి తదుపరి ప్రాజెక్ట్ "మహాసముద్రం". ఇటీవలే అధికారికంగా ప్రకటించిన ఈ ఇంటెన్స్ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ లో వర్సటైల్ యాక్టర్ శర్వానంద్ మరియు 'బొమ్మరిల్లు' సిద్ధార్థ్ హీరోలుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సుంకర రామబ్రహ్మం నిర్మించనున్నారు. సినిమా సెట్స్ మీదకు వెళ్లకుండానే రెగ్యులర్ గా అప్డేట్స్ ఇస్తూ బజ్ క్రియేట్ చేస్తున్న చిత్ర యూనిట్ తాజాగా ఈ సినిమాకి సంబంధించిన మరో ఆసక్తికరమైన అనౌన్స్ మెంట్ ఇచ్చింది. ఈ భారీ మల్టీస్టారర్ లో గార్జియస్ అను ఇమ్మాన్యుయేల్ మరో హీరోయిన్ గా నటించనుందని ప్రకటించారు. 'మహాసముద్రం' స్క్రిప్ట్ లో అందరికి నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను క్రియేట్ చేసిన అజయ్ భూపతి.. అను ఇమ్మాన్యుయేల్ కి కూడా ఒక ముఖ్యమైన పాత్రను ఇచ్చారని తెలుస్తోంది. ఇప్పటికే ఈ మూవీలో టాలెంటెడ్ హీరోయిన్ అదితి రావు హైదరి హీరోయిన్‌గా నటించ బోతుందని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. వైజాగ్ బ్యాగ్రౌం డ్‌లో నడిచే క్రైమ్ థ్రిల్లర్ గా ఈ చిత్రాన్ని తెలుగు తమిళంలో ఒకేసారి తెరకెక్కించనున్నారని సమాచా రం. త్వరలోనే ఈ సినిమాని సెట్స్ పైకి తీసుకు వెళ్ళడానికి మేకర్స్ ప్రయత్నాలు చేస్తున్నారు. 'మహా సముద్రం'లో నటించే ఇతర నటీనటులు సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com